

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 31 ఆగష్టు 2025 | పేజీలు 8




# పై అంటే పై



- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మధ్య మాటల తూ టాలు.
- ఆ పేజీల్లో ఏముందో నని చర్చ..?



**మహబూబ్‌నగర్ (జడ్చర్ల) మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి మధ్య మాటల తోటాలు పేలుతున్నాయి. ఒకరి పై ఒకరు విమర్శలు ఎక్కువ పెడుతూ పొలిటికల్ వేడిని రగిలిస్తున్నారు. విమర్శల్లో పదును పెట్టిపై అంటే పై అనుకుంటున్నారు. ఇది కొంతకాలంగా తారా స్థాయికి చేరు కుంది. ఈ నేపథ్యంలోనే.. శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పై విమర్శల వర్షం కురిపించారు. గతంలో తాను చెప్పి నట్లుగా మూడా నిధుల దారి మళ్లింపు విషయం సంబంధించి మరోసారి ఘాటైన పదజాలంతో విమర్శించారు. మూడ నిధులు దారి మళ్లించారన్న ఆరోపణల్లో భాగంగా ఇప్పటివరకు తాను లక్ష్మారెడ్డి సంతకం చేసిన ఆ ఒక్క 14వ పేజీని చూ యించాను తప్ప, మిగిలినఆ 13 పేజీల్లో ఏముందనే విషయాన్ని ప్రజల ముందు ఉంచితే లక్ష్మారెడ్డిని జడ్చర్ల ప్రజలు ఛీ కొడతారని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై సర్వత్ర వినపడుతుంది. ఈ విషయంలోనే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాజీ మంత్రి లక్ష్మారెడ్డిపై మరోసారి ఫైర్ అయ్యారు. మూడా నిధులు జడ్చర్లకు రాకుండా లక్ష్మారెడ్డి సంతకం చేసి పాలమూరుకు దారి మళ్లించినట్లు మరోసారి ఆరోపించడం స్థానికంగా హట్ టాపిక్‌గా మారింది. ఇందులో భాగంగానే శుక్రవారం జరిగిన పలు కార్యక్ర మాల సందర్భంగా లక్ష్మారెడ్డిపై ఘాటుగా ఫైర్ అయ్యారు. మూఢ నిధులు దారి మళ్లిం చేందు కు లక్ష్మారెడ్డి సంతకం పెట్టిన ట్లు తాను చూపించిన 14వ పేజీలో లక్ష్మారెడ్డి సంతకం మాత్రమే ఉంది. దానికి సంబంధించి పూర్తి వివరాలు మిగిలిన 13 పేజీల్లో రాసి ఉంది, అదేగనక తాను జడ్చర్ల ప్రజల ముందు బహి ర్గతం చేస్తే నీకు పుట్టగతులు ఉండవని చెప్పడం రాజకీయం చర్చనీయాంశం అయింది. ఈ 13 పేజీల్లో ఏముందోనని స్థానికంగా చర్చోప చర్చలు జరుగుతున్నవి. అదేవిధంగా జడ్చర్ల వందపడకల ఆస్పత్రి నిర్మాణంలో అప్పటి మంత్రిలక్ష్మారెడ్డి తీసుకున్న చర్యలు ఏమిట నే దానిపై చర్చకు సిద్ధమని సవాల్ విసరడం ఆసక్తికరంగా మారింది. స్వార్థం కోసం తన కుటుంబ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం జడ్చర్ల కల్వకుర్తి రోడ్డు అను సరించి ప్రభుత్వ అసైన్ భూమి పై అధికార బలంతో ఎన్‌ఓసి తెచ్చి కబ్జా చేయడంతో, వ్యక్తిగత లాభం కోసం కుట్ర చేశారని ఆరోపించారు. ఇందులో భాగంగానే నాలాపై ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించి నిధులు దుర్వి నియోగంచేశారని అన్నారు. పదేళ్ళ అధికారంలో ఉండి భూకబ్జాలు అక్రమ వ్యాపారాలు చేసిన తన అనుచరులపై లక్ష్మారెడ్డి తీసుకున్న చర్యలు ఏమిటని విరుచుకుపడ్డారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి న తర్వాత భూ కబ్జాలు, అక్రమ దం దాలపై ఉక్కు పాదం మోపినట్లు గుర్తుచేశారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్

మిగతా 2లో

- పెద్దమందడి మండలంలో నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు..!
- ఒక్కో జిల్లా పరిషత్ పాఠశాలలో ఇద్దరేసి సబ్జెక్టు టీచర్లు..
- లేని చోట ఒక్కరు కూడా లేరు
- కలెక్టర్, డీఈఓ ఆదేశాలు లేకుండానే ఉపాధ్యాయుల సర్దుబాటు
- జిల్లాలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండానే కొనసాగిన ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు..?
- ఎంఈఓ. జిహెచ్‌ఎంల తీరుపై ఉపాధ్యాయల వసంతృప్తి
- చక్రం తిప్పుతున్న ఓ ఉపాధ్యాయ సంఘం నాయకుడు

# టీచర్లు కాదు.. పైరవీకారులు..?









**పెద్దమందడి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలంలో విద్యాశాఖ పనితీరు ప్రశ్నా ర్థకంగా మారింది..? ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో చివరి స్థానంలో నిలిచి పూర్ పర్ఫా మెన్స్‌లో రికార్డుకు ఎక్కిన జిల్లా పరిషత్ పాఠశాలల పనిచేసే కొందరు జిహెచ్‌ఎంలకు ఎంఈఓకు కనువిప్పు కలవడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ప్రతిరోజు జిల్లాలో ఏదో ఒకప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల బోధన తీరు. విద్యార్థుల విద్య సామర్థ్యాలను పరీక్షిస్తున్నప్పటికీ వారిలో మార్పు రాకపోగా నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.. పెద్దమందడి మండలం లో పనిచేసే ఒక యూనియన్ నాయకుని కనుసైగల్లో.. ఉన్నత అధికారుల ప్రమేయంతో పాటు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా డిప్యూటేషన్లు ఇచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. మక్తల్ నియోజ కవర్గంలో ఒక ప్రభుత్వ పాఠశాల నుండి వనపర్తి నియోజకవర్గంలోని మనిగిల్ల పాఠశాలకు ఎలా డిప్యూటేషన్ ఇచ్చారో తెలియని పరిస్థితి గత ఏడాది ఇచ్చిన డిప్యూటేషన్ ఈవిద్యా సంవత్సరం కూడా అలాగే కొనసాగుతుంది. పెద్దమందడి మండలంలో కొన్నిపాఠశాలలో

మిగతా 2లో

# పారాహుషార్...



- స్థానిక ఎన్నికలపై నేతల ఆసక్తి
- అన్ని స్థానాల్లో పోటీకి రెఢీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** పదవి కాలం అయిపోయి ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న మాజీలు స్థానిక సంస్థల ఎన్నికలపై ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్, బిఆర్‌యస్, బిజెపి ఇతర పార్టీల నేతలు ఈ ఎన్నికలు ఎప్పుడు వస్తాయి అని ఎదురుచూ స్తున్నారు. ఎన్నికల కమీషన్ షెడ్యూల్ కోసం అంతా ఎదురుచూ స్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ నేపథ్యంలో యంపిటిసి, జడ్‌పిటిసి, సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తు న్నాయనే ఉద్దేశ్యంతో ఆయా పార్టీల నేతలు స్థానిక ఎన్నికలపై ఆసక్తి చూపిస్తున్నారు. మంత్రులు,ఎమ్మెల్యేల సహకారంతో అన్ని స్థానాలలో పోటీ చేయించేందుకు ద్వితీయ శ్రేణి నాయకత్వం ప్రయత్నిస్తుంది. అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు ఈ ఎన్నికలు సవాల్‌గా తీసుకుంటుంది. రేవంత్‌రెడ్డి సర్కార్‌పాలనలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు, ప్రజల్లోకితీసికెల్లి ఓట్లు రాబట్టెందుకు కోసం కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. మరోప్రక్క ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా ముందుకు వెళున్నాయి. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్చర్ల, మహబూబ్‌నగర్, దేవరకద్ర నియోజకవర్గాలు ఉన్నాయి. వీటికింద అనేక గ్రామాలు, మండలాలుఉన్నాయి. ఎంపిటిసిలు, సర్పంచులు, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు పద వులకోసం నాయకులు కసరస్తు చేస్తున్నారు. తమకు అనుకూలమైన ప్రాంతాల నుండి పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందుకు సంబందిత ఎమ్మెల్యేల ద్వారా సీటు కోసం కృషి చేస్తున్నారు. జడ్‌పిటిసిగా బరిలోకి దిగి గెలిస్తే జడ్‌పి చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు బడా నాయకులు పావులు కదుపుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవ ర్గాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం వ్యూహం రచిస్తున్నారు. గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు. ఇదే క్రమంలో ప్రతిపక్ష బిఆర్‌యస్, బిజెపిలు కూడా స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టిపెట్టి పార్టీ క్యాడర్ ఉన్నచోట బలమైన అభ్యర్థులను ఎన్నికల్లో దింపే ప్రయత్నంలో ఉన్నారు.




## నేడు చిత్ర లేఖనం పోటీ

**పాలమూరు మేజర్‌న్యూస్:** నేడు "నా ఊహల్లో గణేశుడి రూపం". అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీ నిర్వహిస్తున్నామని స్ఫూర్తి సామాజిక సేవా యువజన కళా సంస్థ సభ్యులు మహేష్ శని వారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ గ్రంథాలయంలో ఈ రోజు ఉదయం 9 :30 గంటలకుజరిగే పోటీల్లో, 1వ తరగతి నుంచి డిగ్రీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చిత్రకళ పోటీలో పాల్గొన్న దల్చిన విద్యార్థులు కలర్స్తో పాటు సామాగ్రి వ తీసుకొని రావాలని నిర్వాహకులు తెలిపారు.

## సెప్టెంబర్ 3న ముఖ్యమంత్రి పర్యటన

### - బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీడీ జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా మూసాపేట్ గ్రామ పరిధిలో ఎస్‌జిడి ఫార్మ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రెండవ యూనిట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎనిమల్ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్టిలో ఉంచుకొని ఎస్పీడీ జానకి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,పోలీస్ సిబ్బందితో కలిసిఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమ స్థలం, భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సౌకర్యాలపై చర్చించి పగడ్బందీ ప్రణాళిక రూపొందించారు. ఎస్పీ వెంట డీఎస్పీ వెంకటేష్వర్లు, ముత్తూర్ సిఐ రామకృష్ణ మూసపేట ఎస్సై వేణు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఐదుగురు సబ్ ఇన్స్పెక్టర్లకు ఘన సన్మానం



**పాలమూరు మేజర్ న్యూస్:** పదవీ విరమణ చేసిన సబ్ ఇన్స్పెక్టర్లను ఎస్పీ డి. జానకి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో యెస్. బాల్ రెడ్డి, సబ్ మహబూబ్ నగర్ లోని పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సై బాల్రెడ్డి, సిసిఎస్ ఎస్సైఎం. వెంకయ్య, రూరల్ పిఎస్ ఎస్ఐ వహీద్ అలీ బెగ్, విఆర్ ఎస్సైలు బద్రియ,పి. మల్లయ్యలను ప్రత్యేకంగా అభినందించారు. అంతరం ఆమెమాట్లాడుతూ 41 ఏళ్ల సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో సేవలందించడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులతో హాయిగా, ఆనందంగా సుఖశాంతులతో జీవించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి,గిరిబాబు, ఏవో రుక్మిణి భాయి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు వెంకటేష్, రత్నం, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, రిటైర్ అయిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారా పోలీసులకు విధులపట్ల ఉత్సాహం : జిల్లా ఎస్పీ



**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఏ.ఎస్సై నుండి ఎస్.ఐ గా పదోన్నతి పొందిన వి.వెంకటేశ్వర్ రెడ్డి ను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపుతో పాటు, వీధుల పట్ల మరింత ఉత్సాహం వస్తుందని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా కృషి చెయ్యాలని అన్నారు.

## రైతులకు తప్పని యూరియా తిప్పలు





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం లో గల ప్రాథమిక సహకార సంఘం వద్ద రైతన్నలు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు కొనసాగు తున్నాయి. ఆధార్ కార్డులు, భూమి పట్టా పాస్ బుక్కులు పట్టుకొని రైతులు బారులు తీరుతున్నారు. తిండి తిప్పలు మాని యూరియా కోసం రైతన్నలు పడుతున్న తిప్పలు తప్పడం లేదు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం నుంచి రాత్రి వరకు పడి కాపులు కాచిన ఒక ఆధార్ కార్డు కి ఒకటే యూరియా బస్తా ఇస్తామని అధికారులు చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు పడుతున్న పొలానికి సరిపడే యూరియా దొరకడం లేదని రైతులు తెలియజేశారు. ప్రాథమిక సహకార సంఘం కేంద్రం వద్ద రైతుల సంఖ్య ఎక్కువ కావడం వలన మండల వ్యవసాయ అధికారి హైమావతి పోలీస్ వారి సహకారంతో సింగల్ విండో కేంద్రం దగ్గరికి చేరుకొని రైతులకు యూరియా పరిస్థితి గురించి వివరించి రైతులను కట్టడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియాని ఒక ఆధార్ కార్డు పై ఒక బస్తా కంటే ఎక్కువ ఇవ్వడం జరగదని రైతులు నానో యూరియా, నానో డీఏపీల నీ పంట పొలాలకు వాడటం అలవాటుగా మార్చుకోవాలని రైతులకి తెలియజేశారు. వ్యవసాయ అధికారి హైమావతితో పాటుగా మండల ఏ ఎస్ ఐ మన్యపు రెడ్డి ,ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది సురేష్, రాము పాల్గొనడం జరిగింది.

## మానవ హక్కులపై అవగాహన ర్యాలీ




**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ ఫోరం మానవ హక్కులు, అవినీతి నిరోధక సంస్థ)ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ గాంధీ నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ ఫోరం జాతీయ అధ్యక్షులు డాక్టర్ మోహన్ రావు నల్వాడే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్యవివాహాలు గృహహింస మాదకద్రవ్యాలపై ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించడంతోపాటు రాజ్యాంగం దేశ పౌరులకు కల్పించిన మానవ హక్కుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ కచ్చితంగా మానవ హక్కులపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తంగిడి నాగరాజు, ఉపాధ్యక్షులు గవినోల్ల జయపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీరామ్, సెక్రటరీలు సూర్య ఆంజనేయులు ,కేశవరెడ్డి, కట్టా వెంకటేష్, శరణప్ప, సాదిక్ ,నదియా , అరుణ, స్వప్న , విద్యార్థులు, పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత

**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** గణేష్ నవరాత్రి ఉత్సవాల కు జిల్లా ఎస్పీ.టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాం గం పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ప్రజలకు మెరుగైన రక్షణ కల్పించడం లోభాగంగా జిల్లాలోఉన్న గణేష్ మండపాలదగ్గరభద్రత తనిఖీలు సెక్యూరిటీ బృందాలు రోజు విస్తృతంగా చేపడుతున్నారు. అలాగేఅక్కడ భద్రతకు ఎలాం టి సమ స్యతలెత్తిన వెంటనే పోలీస్ యంత్రాగానికి తెలియజేయాలని సూచించారు.

## మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలి

### - తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ రాజేంద్రప్రసాద్ గౌడ్

**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** కాలేశ్వరం పై జస్టిస్ గోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు గురించి అసెంబ్లీలో చర్చించడానికి మాజీ ముఖ్యమంత్రి హాజరుకావాలని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా అధికార అనుభవించి అసెంబ్లీ సమావేశా లకు రాకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రజా సమస్యల గురించి చర్చించాలని మాజీ ముఖ్యమంత్రిని కోరారు. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో బిజెపి ఎంపీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల గురించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు

## సై అంటే సై

(మొదటిపేజీ తరువాయి)

ఇండ్లలో లక్ష్మా రెడ్డి అనుచరులు డబ్బులకు డబు ల్ బెడ్ రూమ్ ఇళ్లను అమ్ముకోవడం బహిరంగ రహ స్యంగా మారింది అన్నారు. దీనిపై అధికారులతో సమగ్ర విచారణ చేయిస్తాన న్నారు. పేదలకు కాకుం డా ధనికులకు స్థానికేతరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టబెట్టిన ఘనత లక్ష్మారెడ్డి అనుచరుల దేనని అన్నారు.

**వెన్నుపోటు దారులేవరో ?**

మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి వెన్ను పోటు దారులు వెన్నంటి ఉన్నారని ఎమ్మె ల్యే అనిరుద్ రెడ్డి ఆరోపించడం వెనుక రాజకీయ కోణం దాగి ఉందని ప లువురు అభి ప్రాయపడుతున్నారు. పొలిటికల్‌గా తనకు పోటీదారులు మీరేనని, వచ్చే ఎన్నికల్లో పోటీ నుండి మీరు తప్పు కుంటానని చెబితే నే ను నీ గురించి మాట్లాడనని చెప్పారు. కాదంటే నేను నీ గురించే మాట్లా డుతానంటూ లక్ష్మారెడ్డి పై అనిరుద్ రెడ్డి పిరుచుకు పడడం ఆసక్తిని కలి గించింది. వచ్చే ఎన్నికల్లో నిన్నుపోటి నుండి తప్పించేందుకు కొందరు నీఅనుచరులే రాజకీయంగ సిద్ధపడు తున్నట్లు చెప్పారు. దాన్ని గుర్తించకుండ తనపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. మీరు వయసులో పెద్దలు, మిమ్మల్ని గౌరవించడం నా బాధ్యత. నాపట్ల మీరు అమర్యాదగా మాట్లాడితే నేను అదే స్థాయిలో మాట్లాడుతానని స్పష్టం చేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఇటీవలి కాలంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేస్తున్న ఘాటైన విమర్శలు పట్టణం లో రాజకీయ వేడిని తలపిస్తుంది. దీని ప్రభావం రాబోవ స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా చూపనున్నదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## టీచర్లు కాదు.. పైరవీకారులు..?

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగిన డిప్యూటేషన్ల విషయాలపరిస్థితినీ పరిశీలిస్తే అల్వాల యుపిఎస్‌లో సోషల్ టీచర్ శ్రీనివాసులును గతకొన్ని నెలలక్రితం మద్దిగట్ల మోజర్లజిల్లా పరిషత్ పాఠశాలకు డిప్యూటేషన్ ఇచ్చారు. అక్కడ ఇదివరకే సోషల్ టీచర్ విధులు నిర్వహిస్తున్నాడు. మద్దిగట్ల మోజర్ల జిల్లా పరిషత్‌లో పనిచేసే వాణి ప్రభ అనే ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు కూడా గత కొన్నినెలల క్రితం వెల్టూరు జిల్లాపరిషత్‌లో డిప్యూటేషన్‌లో పనిచేస్తున్నారు. ఆ పాఠశాలకు ఇటీవలే ప్రమోషన్ పై ఒక ఉపాధ్యాయురాలు విధుల్లో చేరారు. మనిగిళ్ళ జిల్లా పరిషత్ పాఠశాల విషయానికొస్తే అమర్ చింత జిల్లాపరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న రాధిక... పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం జిల్లా పరిషత్ పాఠశాలగా అఫ్ గ్రేడ్ అయినా పాఠశాలకు గత సంవత్సరం అక్టోబర్ నెలలో డిప్యూటేషన్ పై వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ సబ్జెక్టు టీచర్‌లు లేకపోవడంతో ఎంపీ యుపిఎస్ పాఠశాల బండరాయిపాకులలో పనిచేసే సాంబశివుడు బయోసైన్స్ ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్నాడు. అలాగే మణిగిల్ల జిల్లా పరిషత్ పాఠశాలలో వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో పనిచేస్తున్న బలరాముడు అనే ఉపాధ్యాయుడు మణిగిలా జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో 113 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం ఉపాధ్యాయుల సర్దుబాటుతో విద్యాబోధన కొనసాగుతుంది. పెద్దమందడి మండలంలో పనిచేసే ఒక జిహెచ్‌ఎం తన బయటి పనులను చక్కబెట్టుకోవడానికి తనపాఠశాలకు అవసరం లేకపోయినా సబ్జెక్టు ఉపాధ్యాయుడు ఉండగానే అదే సబ్జెక్టుకు చెందిన మరో ఉపాధ్యాయుడిని ఆ పాఠశాలకు డిప్యూటేషన్ పై తెచ్చుకున్నాడు అనే ఆరోపణలు ఉన్నాయి. డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయుడు సంబంధిత జిహెచ్‌ఎం కు చెందిన సబ్జెక్టును విద్యార్థులకు బోధిస్తున్నట్లు తెలుస్తుంది.. ఇటీవల మధ్యాహ్నం నుండి పాఠశాలకు ఎగనామం పెట్టి పెళ్లిళ్లు పేరంటాలు.. పదవీ విరమణ సన్మాన సభలకు హాజరైన సంఘటనలు కూడా ఉన్నాయి.. జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే అమరచింత మరియు కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని వీపనగండ్ల మండలం కల్వరాల జిల్లా పరిషత్ పాఠశాలల నుండి వనపర్తి నియోజకవర్గం లో విధులు నిర్వహించడం విశేషం.. ఇందులో ఎవరికి లబ్ధి చేకూరిందో అర్థం చేసుకోవాలి.. బోధన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని డిప్యూటేషన్లు ఇస్తే బాగుంటుంది ... కానీ ఇక్కడ కొంతమంది జిహెచ్‌ఎంల పైరవీలు కొనసాగినట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. జిల్లా విద్యాశాఖ తరపున ఎవరికి డిప్యూషన్లు ఇవ్వలేదు డిఇఓ అబ్దుల్ గని పెద్దమందడి మండలంలో కొనసాగిన డిప్యూటేషన్ల విషయంపై డిఈఓ అబ్దుల్ గనిని వివరణ కోరగా తాము జిల్లా విద్యాశాఖ నుండి పెద్దమందడి మండలంలో ఎవరికి ఇవ్వలేదని.. కేవలం ఒక రికీ మాత్రమే పాఠశాల డైరెక్టర్ నుండి ఫోన్ లో ఇచ్చిన ఆదేశాల మేరకు ఓరల్ డిప్యూటీషన్ ఇచ్చినట్లు తెలిపారు. యుపిఎస్ స్థాయిలో ఒక టీచర్ కు మాత్రమే డిప్యూటేషన్ ఇచ్చాం. ఇంచార్జ్ ఎంఈఓ మంజులత. తాను ఇటీవలే పెద్ద మందడి ఎంఈఓగా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని. మండలంలో అమ్మపల్లి యుపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న సురేందర్ రెడ్డి అనే ఒక ఉపాధ్యాయుని మంగంపల్లికి డిప్యూటేషన్ పై పంపడం జరిగిందని.. జిల్లా పరిషత్ పాఠశాలలో కొనసాగుతున్న డిప్యూటేషన్లు గతంలో ఇచ్చినవేనని.. సెప్టెంబర్ మొదటి వారంలో మద్దిగట్ల . వెల్టూరు జిల్లా పరిషత్ పాఠశాలలో డిప్యూటేషన్ లో కొనసాగుతున్న వారిని వారి సొంత పాఠశాలలకు పంపిస్తామని ఎంఈఓ మంజులతో తెలిపారు.

## మోడల్ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు మోడల్ పాఠశాల అండ్ కళాశాల ప్రిన్సిపల్ రాఘవేందర్ తెలిపారు. ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మిగులు సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు పొందేందుకు 9885765688 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగుల పంపిణీ



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో శనివారం అర్హులైన లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ సాయిని వరలక్ష్మి, మాజీ ఎంపిటిసి సాయిని శ్రీనివాసరావు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఇండ్ల ప్రొసీడింగులు పొందిన లబ్ధిదారులు ఇండ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## తరగతి గదిలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం విద్యార్థుల అభ్యసన అభివృద్ధికి మార్గం

### - డీఈవో రమేష్ కుమార్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** శనివారం నాడు అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో జరిగిన టిఎల్ఎం మేళాలను జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ ప్రారంభించారు. డిఇఓ మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆసక్తి, మరియు వినూత్న ఆలోచనలు పెరుగుతున్నాయని డిఇఓ తెలిపారు. పాఠ్య విషయాలను స్పష్టంగా, సరళంగా అర్థమయ్యేలా చెయ్యడంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు విధిగా వినియోగించాలని ఆయన సూచించారు. గ్రాఫిక్స్, మోడల్స్, ఫ్లాష్ కార్డులు, ఆటల రూపంలో ఉన్న ఉపాధ్యాయ సహాయక సామగ్రి విద్యార్థుల దృష్టిని ఆకర్షిస్తుందని, ఇది తరగతిలో క్రియాశీలతను పెంచి, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఉపకరిస్తుంది," అని డీఈవో అన్నారు. ఈ మేళాలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ ప్రదర్శనలను డీఈవో రమేష్ కుమార్ వాటిని పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. అలాగే, ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, "ప్రతి తరగతిలో ఈ సామగ్రిని వినియోగించి, బోధనను సజీవంగా మార్చాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జీవన్ కుమార్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా నాణ్యతను పెంచి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన చేయడమే (టీఎల్ఎం) మేళ లక్ష్యం

### : డీఈవో రమేష్ కుమార్

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** విద్యానాణ్యతను పెంచి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన చేయడమే టిఎల్ఎం లక్ష్యమని వినూత్న బోధనా పద్ధతులను ప్రోత్సహించడం విద్యా విషయాలపై విద్యార్థులకు ఆసక్తి కలిగించాలని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తుందని అన్నారు. అచ్చంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి టీఎంఎల్ మేళా అనేది పాఠశాలల్లో విద్యార్థులకు సులభంగా, వినూత్నంగా పాఠాలను నేర్పడానికి, వారికి విషయంపై ఆసక్తి కలిగించడానికి ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనా సామగ్రిని ప్రదర్శించే ఒక ప్రదర్శన అని అన్నారు.ఈ మేళాలో ఉపాధ్యాయులు సృజనాత్మకంగా తయారుచేసిన వివిధ రకాల బోధనా పరికరాలను ప్రదర్శిస్తారు, ఇవి విద్యార్థుల అభ్యాసన ప్రక్రియను మెరుగుపరుస్తాయి. ఎంఈఓ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తాం

- వినియోగదారులకు అండగా ఉంటాం
- కొన్న ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలి
- వినియోగదారుల హక్కులపై విస్తృత ప్రచారం చేయాలి
- కమిషన్ అధ్యక్షురాలు ఎం. అనురాధ




మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్: వినియో గదారుల హక్కులు, రక్షణతో పాటు వారిసమస్యల పరిష్కారం కోసంకృషి చేస్తామని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, మహబూబ్ నగర్ అధ్యక్షురాలు ఎం. అనురాధ అన్నారు. శనివారం పట్టణంలోని టీఎన్జీవోస్ భవనంలో నిర్వహించిన వినియోగదారుల హక్కులు, రక్షణపై న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు తమ హక్కులతో పాటుగా బాధ్యతలు విధిగా కలిగివుండాలి అని అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం వినియోగదారుల హక్కుల గురించి ఆమె వివరించారు. అంతేకాకుండా వినియోగదారుల హక్కులపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె సూచించారు. సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క వినియోగదారుడు ఏదైనావస్తువు కొన్నప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు. వస్తు సేవలో ఏదైనా నష్టం, మోసం జరిగిన దానికి సంబంధించిన బిల్లు ఉంటే వినియోగదారుల కమిషన్ లో కేసు వేసి నష్టపరిహారం పొందవచ్చని ఆయన తెలిపారు. బిల్లు లేని పక్షంలో కేసు వేయడం వీలు కాదని, అలాగే నష్టపరిహారం కూడా పొందలేమని దీంతో వినియోగదారులను నష్టపోతాడని ఆయన సూచించారు. వినియోగదారుల హక్కుల కోసం ప్రత్యేకించి వినియోగదారుల చట్టం 2019 రూపొందించబడిందని, దానికి అనుగుణంగా వినియోగదారుడు తమ హక్కులను సాధించుకో వచ్చని ప్రవీణ్ తెలిపారు. ఏదైనా బస్సు సేవలో వినియోగ దారుడు మోసపోయిన నష్టం జరిగిన సంప్రదిస్తే ఆయా వినియోగదారుల హక్కుల కోసం తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. అంతేకాకుండాజాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ 1915, ఫిర్యాదులను నమోదు చేయడానికి టోల్-ఫ్రీ నంబర్ 1800-11-4000 పై వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు వినియోగదారుల పరిష్కార హక్కు, చట్టంలోని పలు అంశాల గురించి ఇక్ఫైలా కళాశాల విద్యార్థులు పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వినియోగదారుల హక్కులను చిత్రీకరించే నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇక్ఫై కళాశాల సిబ్బంది, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు సమీర్, పవన్, శ్రీధర్ రెడ్డి, రెయిన్ బో శ్రీనివాస్, శ్రీహరి, గణేష్, లక్ష్మీకాంత్ రెడ్డి, మైత్రి యాదయ్య, రాకేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తది పూర్తి కాదు - పాతది రిపేరు చెయ్యరా..?

- మండల పరిధిలో నత్తనడకన బ్రిడ్జి పనులు
- అద్వానంగా బీటీ రోడ్లు ఇంకెప్పుడు పూర్తి చేస్తారు
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంచర్ల గోపాల్ ఫైర్



**మద్దూర్ మేజర్‌న్యూస్:** సీఎం నియోజకవర్గంలో కోట్లు పెట్టి బీటీరోడ్లు, బ్రిడ్జిలు కొనసాగుతున్నా,అవి సకాలంలో పూర్తి కావడంలేదని దీంతో వాహనదారులకు ప్రయాణం ఇబ్బందిగా మారిందని ఇది కాంగ్రెస్ లీడర్లకు పట్టదా అని మద్దూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచర్ల గోపాల్ విమర్శించారు.శుక్రవారం రోజు మద్దూరు నుంచి రావల్ పల్లి వైపు వెళ్ళే మెయిన్ రోడ్డులో వర్షాలకు దెబ్బతిన్న పాత బ్రిడ్జి ని,కొనసాగుతున్న కొత్త బ్రిడ్జి పనులును ఆయన పరిశీలించారు.పనులు ప్రారంభించి ఏడాది కావస్తున్నా నత్తనడకన ఇంత వరకు పూర్తి కాలేదని దీంతో ఉన్న పాత బ్రిడ్జి పై టిప్పర్లు తిరిగి పూర్తిగా అధ్వానంగా తయారైందని మండిపడ్డారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలో పలు గ్రామాలకు వెళ్ళే బీటీ రోడ్లు మొత్తం ధ్వంసం అయ్యి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అన్నారు. మండలంలోని రెణివట్ల నుంచి చెన్నారెడ్డి పల్లి గ్రామానికి వెళ్ళే బీటీ రోడ్డు గుంతలు పడి పూర్తిగా ధ్వంసం అయ్యిందని ఉన్న పాత రోడ్లు రిపేర్ చెయ్యకుండానే టిప్పర్లు తిరగడంతో అద్వానంగా తయారయ్యాయని ధ్వజమెత్తారు. వెంటనే బీటీరోడ్లు, కొనసాగుతున్న కొత్త బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు, వాహనదారులకు సహకరించాలని ఆయన కోరారు.ఈ విషయంపై డీఈ రాములు ను వివరణ కోరగా ధ్వంసం ఐన రోడ్లను రిపేరు చేసి బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు.

# ఫోక్సో చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలీ

- నాగవరంలోని సర్వే నెంబర్ 200లో వనపర్తి కోర్టు భవన సముదాయ నిర్మాణానికి కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి
- పెబ్బేరు ఆత్మకూర్ బైపాస్ రోడ్డు అలైన్మెంట్‌ను కొద్దిగా మార్చండి
- హైకోర్టు న్యాయమూర్తి హెచ్ ఎస్ జే అనిల్ కుమార్ జూకంటి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిన్నపిల్లల రక్షణ భవిష్యత్తు కోసం ఏర్పాటుచేసిన పోక్సోచట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి హెచ్.ఎస్.జే అనిల్ కుమార్ జూకంటి అన్నారు. శనివారం వనపర్తి జిల్లాకు వచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి హెచ్.ఎస్.జే అనిల్ కుమార్ జూకంటికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో సాదరంగా ఆహ్వానం పలికారు. కలెక్టర్‌తో న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్నపిల్లల రక్షణ భవిష్యత్తు కోసం ఏర్పాటుచేసిన పోక్సో చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి తో కలిసి నాగవరం శివారులో సర్వే నెంబర్ 200 లో నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ప్రతిపాదిత ఆత్మకూరు - పెబ్బేరు బైపాస్ రోడ్డును పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి బైపాస్ రోడ్డు అలైన్ మెంట్‌ను కొంత మార్చాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను సూచించారు. వనపర్తి జిల్లా జడ్జి యం.ఆర్. సునీత, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, సీనియర్ సివిల్ జడ్జిలు కళార్చన, రజనీ, అశ్విని, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, రోడ్లు భవనాల ఇంజనీరు దేశ్యా నాయక్ తదితరులు హైకోర్టు న్యాయమూర్తి వెంట ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ఆవుల నరేందర్



**బాలానగర్, మేజర్‌న్యూస్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నుండి ఈనెల 20వ తేదీన 36 మంది అయ్యప్ప స్వామి మాలదారులు రాజు గురుస్వామి ఆధ్వర్యంలో పాదయాత్రగా బయలుదేరడం జరిగింది. శనివారం బాలానగర్ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఉడిత్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆవుల నరేందర్ పెద్దయ్యపల్లి చౌరస్తా సమీపంలో స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానం ఏర్పాటు చేసిన నరేందర్ ను అయ్యప్ప స్వాములు ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. గతంలో రాజు గురు స్వామి ఆధ్వరంలో కాశి వరకు పాదయాత్ర చేయడం జరిగిందని ఇది మూడోసారి పాదయాత్ర చేపట్టడం జరిగిందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, శివానందరెడ్డి, ఉడిత్యాల మల్లేష్, లింగం యాదవ్, సంతోష్ నాయక్ , టిల్లు యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజిక్స్ అరుణ్ "శూన్యం"కు గిడుగు జాతీయ పురస్కారం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతికాన్ఫరెన్స్‌హాల్లో ఆదివారం నిర్వహించనున్న గిడుగు జయంతి వేడుకలలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన కవి,రచయిత ఫిజిక్స్ అరుణ్ కుమార్ తన తొలి కవిత్వ సంపుటి శూన్యంకు గిడుగు జాతీయ పురస్కారం అందుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు,గిడుగు ముని మనుమరాలు శ్రీమతి గిడుగు కాంతి కృష్ణ, కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ, విమల సాహితీ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జెల్ది విద్యాధర్, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ తదితర అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఫిజిక్స్ అరుణ్ మాట్లాడుతూ తన తొలి కవిత్వ పుస్తకానికి జాతీయ స్థాయిలో పురస్కారం రావడం పట్ల సామాజికంగా తన బాధ్యత పెరిగిందనీ, భవిష్యత్తులో శాస్త్రీయతతో కూడిన, సమాజంలో దేశభక్తిని పెంచే మానవీయ కోణంలో రచనలు చేస్తానని, శూన్యం పుస్తకానికి సహకరించిన వారందరికీ మరియు పురస్కారం ప్రకటించిన గిడుగు ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సైంటిస్టు శ్రీనివాస్, నవ్య కిరణ్ రెడ్డి, నరసింహారెడ్డి, డాక్టర్ అమ్మిన శ్రీనివాస రాజ్, స్రవంతి సంతోష్, ఎల్లన్న, నారాయణ, రాజేష్ తదితరులు,కుటుంబ సభ్యులు అరుణ్ కు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే

### - వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని



**పెబ్బేర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో పాతపల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన సురేష్ గుప్తని వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని. శాలువ. పూలదండలతో ఘనంగా సన్మానించారు విద్యాధికారి. అబ్దుల్ ఘని మాట్లాడుతూ సురేష్ గుప్తాసార్ విధులు అంకితభావంతో నిర్వహించారని, ఉపాధ్యాయులందరూ సురేష్ గుప్తా లాగే ఆదర్శంగా తీసుకొని, విద్యార్థులకు మంచి చదువులు నేర్పించాలని ఆయన తెలిపారు. పదవి విరమణ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సహజమేనని తెలిపారు సురేష్ గుప్తా ఆయురారోగ్యాలతో బాగుండాలని .అన్నారు. పెబ్బేరు మండలవిద్యాధికారి ఎస్ జయరాములు, వనపర్తి మండల విద్యాధికారి మద్దిలేటి, గుమ్మడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య. పిఆర్టియుటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్. రాష్ట్ర కార్యదర్శి దయానంద్, పెబ్బేరు మండల అధ్యక్షులు చిన్న రాములు, పెబ్బేరు మండల అసోసియేట్ అధ్యక్షులు రవికుమార్, ఉపాధ్యాయులు పాషా, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరి అన్నసేవా సమితి ఆధ్వర్యంలో పీఈటీలకు సన్మానం



**మక్తల్ మేజర్‌న్యూస్:** వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో క్రీడా వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు పిఈటిలను ఘనంగా సన్మానించినట్లు ఏ.రవికుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఏ.రవికుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వరుసగా ఏడు రోజులపాటు క్రీడా వారోత్సవాలు నిర్వహించిందని... మక్తల్ పట్టణంలోనూ వాకిటి శ్రీహరి అన్నసేవా సమితి ఆధ్వర్యంలో క్రీడలను మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ ప్రైవేటు పీఈటీలను శాలువాలతో సన్మానించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా క్రీడా పాలసీని తీసుకొచ్చి, మారుమూల పల్లెల్లోని విద్యార్థులను సైతం మెరుగైన క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులుగా ఎదిగేందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నారని అన్నారు. మక్తల్ నియోజవర్గ కేంద్రంలో సైతం 25 కోట్లతో కనివిని ఎరుగని రీతిలో అన్ని రకాల సదుపాయలతో సరికొత్త హంగులతో స్టేడియం పునర్నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారని, దీంతోపాటు ఉట్కూరు, నర్వ, ఆత్మకూరు ,అమరచింతలో సైతం క్రీడా మైదానాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా మంత్రి వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని అన్నారు.కనివిని ఎరుగని రీతిలో మక్తల్ నియోజకవర్గం ను క్రీడా హబ్ గా ఏర్పాటు చేసేందుకు మంత్రి వాకిటి శ్రీహరి కంకణం కట్టుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఎంఈఓ అనిల్ గౌడ్, డీఎస్ఓ వెంకటేష్ శెట్టి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, శ్రీహరన్న సేవా సమితి సభ్యులు మొహమ్మద్ నూరుద్దీన్, అస్సాముద్దీన్, ఫయాజ్, అబ్దుల్ రెహమాన్, అఫ్రోజ్, బోయ నరసింహ, అనంపల్లి రమేష్, అశోక్ గౌడ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ వడ్ల కుంభకోణాన్ని అరికట్టాలి

### - కొందరు అధికారుల అందదండలతో బియ్యాన్ని అక్రమ దారి పట్టిస్తున్న మిలర్లపై పీడీయాక్ట్ కేసు నమోదు చేయాలి

### - నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో సీఎంఆర్ వడ్ల మిల్లర్ల కుంభకోణం వెనుక అనేక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని నాణ్యమైన బియ్యాన్ని పేదలకు అందే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్లపై పీడీయాక్ట్ కిందకేసు నమోదు చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో సమితి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో మిల్లర్లు సీఎంఆర్ వడ్లను అక్రమంగా విక్రయించు కుంటూ నాణ్యమైన బియ్యం పేదలకు అందకుండా ఆయా మిల్లర్లు యదేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నారని పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. కేవలం ఒక మిల్లులో విజిలెన్స్ అధికారులు దాడులు జరిగితే కొన్ని కోట్లబకాయిలు ఉన్నప్పుడు అదే దాడులు జిల్లాలో ఉన్న అన్ని మిల్లులపై పూర్తిస్థాయిలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తే మిల్లర్ల యొక్క కుంభకోణం మొత్తం బట్టబయలు అవుతుందని అన్నారు. వీరి కుంభకోణానికి పూర్తి సహకారంలో రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయని, దానితోపాటు కొందరు సివిల్ సప్లై అధికారులు కూడా మిల్లర్లతో కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని అక్రమంగా వడ్లను, బియ్యాన్ని తరలిస్తున్న మిల్లర్లపై వెంటనే చర్యలు తీసుకొని పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలన్నారు. పేదలకు అందాల్సిన పిడిఎస్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేస్తూ వడ్లను యదేచ్ఛగా అమ్మడమే కాక బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పుజెప్పకుండా నాణ్యతలేని పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూన్న ఏమాత్రం దీనిపై సివిల్ సప్లై అధికారులు దృష్టి పెట్టడం లేదన్నారు. జిల్లాలో అనేక మంది మిల్లర్లు బ్లాక్ లిస్టులో ఉన్న తరుణంలో అదే మిల్లులకు రాజకీయ అండదండలతో సీఎంఆర్ వడ్లను ఏరకంగా కేటాయిస్తారని,గత సంవత్సరం బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉన్నా ఇవ్వకపోగా అదే మిల్లులకు మళ్ళీ సీఎంఆర్ వడ్లను కేటాయించడం వెనుక భారీ కుంభకోణ ఉందని అన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి పేదలకు అందాల్సిన బియ్యాన్ని అందనీయకుండా మిల్లర్లు వ్యవహరిస్తున్నారని పాలకులు మరియు అధికారులు దీనిపై దృష్టి సారించాలన్నారు. మిల్లర్ల యొక్క అవినీతిపై త్వరలో జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తామని, జిల్లాలో జరుగుతున్న కుంభకోణంపై రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సిఎంఆర్ వడ్ల మిల్లర్ల అవినీతి బాగోతంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేయడమే కాక దీనిపై ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా నాయకులు వెంకట్రాములు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మండల ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు, మల్దకల్ మరియు ఆయా మండలాల నాయకులు లక్ష్మన్న కె.పి.రామకృష్ణ, వెంకటేష్, బీసన్న, అమ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజ రెవిన్యూ అధికారి ఇష్టారాజ్యం కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయని అధికారి

### - రెవిన్యూ అధికారిపై అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టర్‌కి లిఖిత పూర్వకంగా బాధితులతో కలిసి పిర్యాదు చేసిన వి. రాజు మాదిగ ఐజ



**ఐజ మేజర్‌న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ రెవిన్యూ అధికారి, ఇష్ట రాజ్యాంగ భూ బాధలయింపులు చేస్తున్నారని రైతులు ఎంతో ఆందోళన చెందుతున్నారు. ఈ మధ్య కాలంలో ఐజ పట్టణ శివార్ సర్వే నంబర్ 62 కోట్ల విలువ చేసే భూమి వివాదం కోర్ట్ పరిధిలో ఉంది. ఇట్టి భూమి ని నాలా కన్వర్షన్ కానీ, లే ఆ వుటు అప్రూవల్ చేయకూడదు , అనీ స్పష్టంగా ఆదేశాలు ఉన్నాయి. దయచేసి ఇట్టి భూమి పై కోర్ట్ ఆదేశాల ను పరిగణలోకి తీసుకొని మా కు న్యాయం చెయ్యండి. అంటూ సంబదిత తహసీల్దార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ కి, గౌరవ జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా కోర్ట్ ఆదేశాల ను అందించడం కూడా జరిగింది, అయినా అవేమి పట్టణి ఐజ రెవిన్యూ అధికారి ఈ మధ్య కాలం లోనే నాలా కన్వర్షన్ చెయ్యడం జరిగింది. ఇట్టిభూమి మొదటి నుండి వివాద స్పదంగా నే ఉండటం తో ఇట్టి సమస్య ను పరిష్కారం కోసం భారీగానే ఆర్థిక లావాదేవీలు చేతులు మారినట్లుగా? ఒకబడా నాయకుడు భీనామి పేరునా కూడా కొంత భూమి చేసినట్లుగా? అనేక ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ విషయం పై ఈ రోజు మరోసారి రెవిన్యూ అదనపు కలెక్టర్, జిల్లా కలెక్టర్ కి లిఖిత పూర్వ కంగా బాధితుల తో కలిసి పిర్యాదు చేసిన వి. రాజు మాదిగ ఐజ ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ జోగులాంబ గద్వాల జిల్లా.

# రైతుల సమస్యలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- రైతులకు యూరియా ఇవ్వలేని మీకు పాలించే అర్హత ఉన్నదా?
- రైతులపై పోలీసుల దాడి ఖండిస్తున్నాం!
- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్



**మరికల్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరించడం చేతకాకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే గద్దె దిగాలని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు (ఎమ్మెల్యే అభ్యర్థి) బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు యూరియా కోసం గోస పడుతుంటే రైతులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ దౌర్జన్య పాలనకు నిదర్శనమన్నారు.రైతులు కనీసం యూరియా సరఫరా చేయడం చేతగాని మీకు రాష్ట్రాన్ని పాలించే అర్హత ఉన్నదా అంటూ ప్రశ్నించారు. జిల్లాలో రైతులు ఇబ్బందులు పడుతుంటే జిల్లాలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యే నిద్ర పోతున్నరా అంటూ ద్వజమెత్తారు.ప్రజల ఓట్లతో గెలిచిన మీకు ప్రజా,రైతు సమస్యలు పట్టవా అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు.ప్రజా పాలన పేరుతో గ్యారంటీ లేని పాలన సాగిస్తున్న ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, బీఎస్పీ మండల నాయకులు నర్సిములు,అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూర్‌లో ప్రతిభావంతుల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ప్రోత్సాహక కార్యక్రమం ఘనంగా జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ ఊట్కూర్, లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబ్‌నగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేటటౌన్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను పదోతరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన 12 మంది ప్రతిభావంతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,100 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లయన్ దొబ్బలి హనుమంతు (అధ్యక్షులు), లయన్ శ్రీధర్ (కార్యదర్శి), లయన్ అమృత్ శ్రీహరి, లయన్ గాజుల శ్రీనివాస్, లయన్ గోన వెంకటేష్ (నారాయణపేట్ ప్రెసిడెంట్), లయన్ శ్రీహరి గౌడ్, లయన్ ఎల్కోటి జనార్దన్ రెడ్డి, లయన్ ప్రకాష్ రెడ్డి (పి.ఎస్.సి.ఎస్. చైర్మన్), లయన్ సత్యనారాయణ రెడ్డి, లయన్ భరత్ (అడ్వకేట్), లయన్ శంకర్, లయన్ రామాంజనేయులు పాల్గొన్నారు. అలాగే మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, ఎంఈఓ మాధవి, జెడ్పిహెచ్ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయులు కుసుమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో ప్రజా భద్రత పోలీసు బాధ్యత పై అవగాహన




**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ పట్టణంలోని ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో "ప్రజాభద్రత -బాధ్యత "కార్యక్రమం పైవిద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, విద్యార్థినిలు మహిళలపై వేధింపులు, రక్షణ, పోలీసు సహాయం, చట్టాలపై సురక్ష పోలీస్‌కళాబృందం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రజలకు శాంతి భద్రతలు కలిగించేందుకు పోలీస్ శాఖ నిరంతరం అందుబాటులో ఉంటుందని గొడవలకు తావులేకుండా మెలగాలని అభివృద్ధికి ఆటంకం కలిగించే అసాంఘిక శక్తుల ఆట కట్టించేందుకు పోలీసు సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్షల్‌ఆర్ట్సలో రాటుదేలుతున్న మణిరాజ్

- సానబెట్టడంతో వెలుగులోకి అత్యుత్తమ ప్రతిభ
- ఐదేళ్ల బాలుడి కరాటే విన్యాసాలు స్ఫూర్తిదాయకం



**లింగాల:** అక్షరాలు నేర్చుకునే సమయంలో మార్షల్ ఆర్ట్సులో రాటుదేలుతూనే సంగీతం, మేదడుకు పదునుపట్టే చదరంగం క్రీడల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడీ ఐదేళ్ళ చిన్నోడు. భావి జీవితానికి ఉపయోగపడే చదువుతో పాటు కరాటే పట్ల ఎనలేని ఇష్టం కనబరుస్తూ అద్భుత ప్రతిభతో వహ్వా అనిపించుకుంటున్నాడు మండల కేంద్రమైన లింగాలకు చెందిన ఐదేళ్ళ మణిరాజ్. పూర్వ ప్రాథమిక విద్య చదవకుండానే నేరుగా ఒకటవ తరగతి ప్రవేశం పొందిచక్కగా చదువుకుంటూనే కరాటే పట్ల ఆసక్తి పెంచుకున్నాడు. అంతేకా కుండా కీబోర్డు పైన సంగీత స్వరాలు పలికిస్తూ తన గానంతో అందరిని మైమరిపింపచేస్తునే చదరంగంలో పావులు కదుపుతూ ఎత్తుకుపైఎత్తు వేస్తు వ్యూహాలు పన్నుతున్న ఈ చిన్నారి దినచర్య ప్రతిరోజూ తెల్లవారుజామున 5 గంటలకే మొదలౌతుంది. స్వీయ రక్షణకు దోహదపడే కరాటేను పల్లెల్లో అందరికీ చేరువ చేయాలని లక్ష్యంతో బల్మూర్ మండల కేంద్రానికి చెందిన బ్లాక్ బెల్ట్ మాస్టారు ముఖేష్ మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండల కేంద్రంలోని హైస్కూలు క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కరాటే శిక్షణ తరగతులు మణిరాజ్ పాలిట వరంగా మారింది.తన అక్క హర్షితతో కలిసి తెల్లవారకముందే క్రమం తప్పకుండా శిక్షణ తరగతులకు హాజరు కావడం కీలక మలుపు కాగా కరాటే లో తన ఎదుగుదలకు తొలి అడుగు పడింది. కరాటే పట్ల మణిరాజ్ కనబర్చుతున్న ఆసక్తి నేర్చుకోవాలనే తపన, ప్రావీణ్యం గుర్తించిన శిక్షకుడు ముఖేష్ ప్రత్యేక శ్రద్ధతో తర్ఫీదు ఇస్తూ సానపెట్టడంతో అబ్బాయిలోని అత్యుత్తమ ప్రతిభ వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల భరోసా కోచ్ నిత్యం అందిస్తున్న శిక్షణతో అనతి కాలంలోనే కరాటెలో మెలుకువలు నేర్చుకుంటు రాటుదేలుతున్నాడు. శిక్షకుడు ముఖేష్ మార్గదర్శకంలో కరాటే తో పాటు కర్ర సాము, కిక్ బాక్సింగ్, నాన్ చాకు, జూడో టెక్నిక్స్ ,స్టిచ్చింగ్, పంచులు కొట్టడం వంటి సాహస వంతమైన అంశాలపై తర్ఫీదు పొందుతూ తన నైపుణ్యాలకు పదును పెట్టుకుంటూ ఆత్మ విశ్వాసంతో తన అక్క హర్షితతో కలిసి సాధన చేస్తూ ముందడుగు వేస్తూ ఆదరగోడుతున్నాడు.జూన్ నెలలో లింగాలలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో కఠినమైన ఆసనాలు సులువుగా వేస్తున్న మణిరాజ్ ప్రావీణ్యాన్ని పరిశీలించిన బ్లాక్ బెల్ట్ డాన్-6 గ్రాండ్ మాస్టర్, చీఫ్ ఇన్ స్ట్రక్టర్, సీనియర్ ఎగ్జామినర్, ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ ఎ.రవి మెచ్చుకుంటూ ప్రత్యేక బహుమతి అందజేసీ ప్రశంసించారు. చిన్నపిల్లోడికి ఎంతో ఓర్పు సహనంతో కరాటే విద్యను అందిస్తున్న మాస్టర్ ముఖేష్ ను అభినందిస్తూ వయస్సు దృష్ట్యా ఎటువంటి టోర్నమెంట్ లకు ఈ బుడతడ్ని పంపకుండా కరాటే మూలాలు బాగా వంటబట్టేలా నేర్పిస్తూ బెల్ట్ గ్రేడ్ పరీక్షకు సంసిద్ధం చేయాలనీ సూచించారు.నిరంతర సాధనతో కరాటే సులువు అని నిరూపిస్తూన్న మణిరాజ్ సెప్టెంబర్ నెలలో నిర్వహించే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షకు గురువు పర్యవేక్షణలో సిద్ధమవుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

**పసిప్రాయంలో మార్షల్ ఆర్ట్స్ నేర్పడంవల్ల ప్రయోజనాలు - కోచ్ ముఖేష్**

పసిప్రాయంలోనే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, చిన్నతనంలోనే కరాటే సులువుగా అబ్బుతుందని కరాటే బ్లాక్ బెల్ట్ మాస్టర్ ముఖేష్ తెలిపారు.బల్మూరు గ్రామానికి చెందిన తాను గత 15 ఏళ్ల నుండి అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన నిహూన్ షోడోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏఆర్ స్పోర్ట్స్ మార్షల్‌ఆర్ట్స్ అకాడమిచే మారుమూల ప్రాంతాలలో కరాటే,కిక్ బాక్సింగ్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాను నేర్చుకున్న కలను ఆటలకు పుట్టినిల్లు అయినా లింగాలలో ఆత్మ రక్షణ క్రీడా కరాటేను అందరికీ పంచాలనే సంకల్పంతో శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.కేంద్ర ప్రభుత్వ ఖేలో ఇండియాలో భాగంగా జూలై 26,27 తేదీలలో హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బాలికల అస్మిత కిక్ బాక్సింగ్- 2025 యందు తొలి ప్రయత్నంలోనే ఇద్దరు విద్యార్థీనీలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చుతు స్వర్ణం, రజిత పథకాలను సాధించి సత్తా చాటుతూ గర్వకారణంగా నిలిచారని వెల్లడించారు. విద్యార్థులు చదువును మార్షల్‌ఆర్ట్సను సమాంతరంగా చూడాలని అన్నారు.ఇదే దూకుడు కనబర్చుతూ ముందడుగు వేస్తే భవిష్యత్తులో కరాటేలో మణిరాజ్ వెలగడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మణిరాజ్ ప్రతిభను స్ఫూర్తిగా తీసుకొని నాలుగేళ్ల దాటిన చిన్నారులను కరాటే నేర్పించడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం శుభ సూచకమని తెలిపారు. నేర్చుకోవాలనే తపన గల నాలుగేళ్ల వయసు నుండి ఎనిమ్మి బాలబాలికలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.


# కట్టు మిషన్ పంపిణీ

**గుండుమాల్ మేజర్ న్యూస్ :** మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కుట్టు మిషన్లు గుండుమాల్ గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సుంకిరెడ్డి విక్రమ్ రెడ్డి ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం చేస్తున్న సర్వేయర్

- కలెక్టర్ ఎస్పీ ఆదేశాలు బేఖతరు చేస్తున్న మదనాపురం సర్వేయర్
- భూమి కబ్జాకు గురవుతుందని వనపర్తి జిల్లా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు


చలాన్ - Date-8-7-2025

Revenue - FLINE PETITIONS SUB DIVISION RECEIPT

| | | | |
|---|---|---|---|
| Date of Payment: | 07/08/2025 | Payment Mode: | Online |
| Transaction ID: | TTDER022501202931 | Authorized Agent: | Online |
| Applicant Name: | A VENKATESHWARLLU | Application No: | DER022501202931 |
| Service Type: | F-LINE PETITIONS/SUB DIVISION | Amount (in Rs.): | 295 |
| Document Village: | Konnur | Document Mandal: | Madanapur |
| Document District: | WANAPARTHY | Document Type: | F-Line Petition |
| Delivered in: | Within 45 working days from requested date . | | |

To know the application status,please visit ts.meeseva.telangana.gov.in

**మదనాపురం మేజర్‌న్యూస్:** కోన్నూరు గ్రామ శివారులో మూడు ఎకరాల భూమి అదే గ్రామానికి చెందిన కొందరు భూమిని కబ్జా చేస్తున్నారని భూమి పరిష్కారం కోసం వనపర్తి కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా వనపర్తి ఎస్పీకి కోన్నూరు శివారులో 402 సర్వేనెంబర్ మూడు ఎకరాలకు చెందిన భూమికబ్జా అవుతుందని ఎస్పీకి ఎండారాస్మెంట్ చేసి పంపించడంతో ఎస్పీ ఆఫీసు నుంచి డిఎస్పీకి ఎస్టీ (ఎరుకల) కులాలకు చెందిన భూమి కబ్జాకు గురి అవుతుందని కాపాడాలని ఆత్మకూరు సర్కిల్ సిఐకి ఎంక్వయిరీ చేయాల్సిందిగా డి.ఎస్.పి ఆదేశించడంతో ఆ ఫిర్యాదుతో ఆత్మకూర్ సిఐ స్పందించి ఇరు వర్గాలకు సర్వే చేసుకోమని చెప్పారు. చలాన్ కట్టిన రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు స్పందించకుండా ఆగస్టు 30వ తేది న సర్వే చేస్తానని నోటీసులు పంపించి సర్వే చేయకుండా మదనాపురం సర్వేయర్ ముఖం చాటేసింది అని ఎస్టీ( ఎరుకల) కులస్తులు మన్యం మాజీ ఎంపీటీసీ, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, మొగిలిలన్న, పద్మ, ఆంజనేయులు అందోళన చెందుతున్నారు. 402 భూసర్వే కోసం రైతుల నెలల తరబడి కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వేయర్లు అడుగుతే ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతూ వారినుంచి భారీగా దండుకుంటున్నారని, భూసర్వే కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న రైతులను పట్టించుకునే వారే కరువయ్యారని, సర్వే కోసం కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరు గుతున్నా సర్వే పూర్తి కావడంలేదని బాధితులు వాపోతున్నారు. మండల సర్వేయర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు, మీకు భూమిలేదని సర్వే రిపోర్ట్ ఇస్తానని మమ్మల్ని భయపెట్టిస్తున్నారు అందుకు ఆందోళన చెందుతున్నాము. భూ కొలతల కోసం రైతులు వస్తే చాలు... వారిని సవాక్షల ప్రశ్నలతో విసిగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సర్వేయర్లు భూ వివాదాలు, హద్దులు, గెట్ల తేడాలు ఉన్నట్లు కొలతలకు వెళితే ఇరు వర్గాల వద్ద భారీగా ముడుపులు తీసుకుంటున్నారని గ్రామాల రైతులంటున్నారు.భారీ ముడుపులు చెల్లిస్తేనే పనులు.. లేదంటే నై అంటూ సాకులు చెబుతు తిరస్కరిస్తున్నారు. ప్రభుత్వ సర్వేయర్ అందుబాటు లో లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో డబ్బులు వెచ్చించి ప్రైవేట్ సర్వేయర్లతో భూములను సర్వే చేయించుకుంటున్నామని అన్నదాతలు వాపోతున్నారు.



## ఓటరు జాబితా అభ్యంతరాలను సరిచేస్తాం - ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఓటరు జాబితా ముసాయిదాపై ఉన్న అభ్యంతరాలను సరిచేస్తామని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై మండల పరిధిలోని 29గ్రామపంచాయతీల నుంచి 425అభ్యంతరాలు వచ్చినట్లు, ఈ అభ్యంతరాలను సరిచేస్తూ తుది ఓటరు జాబితాను వచ్చేనెల 2వ,తేదీన విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ,టిడిపి మండల అధ్యక్షులు అంజయ్య యాదవ్,నాయకులు జహీర్ అక్తర్,తాహెర్,కొట్ల రాజేష్, శ్రీహరి, నీలకంఠ, రాము, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను, పోషించే పూర్తి బాధ్యత వారి పిల్లలదే

### జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** వయోవృద్ధుల సంరక్షణలో సమస్యలు తలెత్తితే చట్టపరంగా వారి పోషకులపై చర్యలు చేపట్టేందుకు దరఖాస్తులు, అభ్యర్థనలు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. చట్టం ప్రకారం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, దత్తత తల్లిదండ్రులు, వయోవృద్ధులు తమ పిల్లలు లేదా చట్టబద్ధమైన సంరక్షకుల నుండి పోషణ కోరే హక్కు కలిగి ఉంటారని, వృద్ధాప్యంలో వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా పిల్లలు/ సంబంధితులు తమ తల్లిదండ్రులు, వృద్ధులను పోషించే పూర్తి బాధ్యత వారి పిల్లలదే అన్నారు. వృద్ధాప్య తల్లిదండ్రుల పోషణకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఆన్లైన్ ద్వారా దాఖలయ్యే మెయింటెనెన్స్ ఫిర్యాదులను ట్రిబ్యునల్‌ద్వారా 90 నుండి 120 రోజుల్లో పరిష్కరించబడతాయని తెలిపారు. పిల్లలు తమ వృద్ధాప్య తల్లిదండ్రులకు ఆహారం, నివాసం, వైద్య ఖర్చుల కోసం నెలకు గరిష్టంగా రూ. 10,000/- వరకు భృతి అందించాల్సి ఉంటుందని, నిబంధనలను పాటించకపోతే మూడునెలలు జైలుశిక్ష లేదా రూ.5000/- జరిమానా లేదా రెండు విధించబడవచ్చునన్నారు. అలాగే వృద్ధుల పోషణ కోసం బదిలీ చేసిన ఆస్తిని షరతులు పాటించనపుడు ఆస్తి బదిలీ రద్దు చేయబడుతుందని తెలిపారు. ఈచట్టం ప్రకారం పిల్లలువృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులను పోషించడం తమ కర్తవ్యంగా భావించాలని అన్నారు. నిర్లక్ష్యానికి గురైన వయోవృద్ధుల ఆస్తి దస్తావేజు రద్దు కోసం రెవెన్యూ డివిజనల్ అధికారికి, ఆస్తి నుండి తొలగింపు గురించి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులు తమ ఫిర్యాదులను TSCMMS (Telangana Case Management & Monitoring System) పోర్టల్‌లో మాత్రమే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని రసీదు తీసుకోవాలని అన్నారు. వృద్ధుల హక్కుల పరిరక్షణ కోసం ఈ అవకాశాన్ని వృద్ధులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నేరుగా అందజేసే దరఖాస్తులు స్వీకరించబడవని, పరిగణలోకి రావని కలెక్టర్ స్పష్టం చేశారు.

## భగత్ సింగ్ కాలనీలో మహిళల అన్నదానం వందల మంది భక్తుల హాజరు



**పాలమూరు మేజర్ న్యూస్:** నగరంలోని భగత్ సింగ్‌నగర్ మహిళలంతా కలిసి పరస్పర సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహబూబ్నగర్ పట్టణం శేషాద్ గుట్ట భగత్ సింగ్ కాలనీలో శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు మహిళలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద జరిగిన కార్యక్రమంలో వందల మంది భక్తులు హాజరై స్వామివారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కాలనీవాసులు అభినందించారు. మహిళా మణులు శారద నవనీత రాణి అనూష లక్ష్మమ్మ రాధ చిట్టెమ్మ ఆర్తి పిల్లి సంధ్య పెల్లి లక్ష్మీ పద్మ స్వాతి సరళ మంగళ సరిత మాధవి అనిత శ్రీలత సంధ్య సారిక లత పాల్గొన్నారు. నిర్వహణ కమిటీ సభ్యులు పురుషోత్తం నరేష్ రాజు ఏర్పాట్లలో పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం రాకుండా చూశారు.

## అయిజ మండల పరిధిలో వివిధ గ్రామాల కల్వర్టు బిడ్జిలను వెంటనే పూర్తి చేయాలి

### - బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అయిజ ఎమ్మార్వో జ్యోతికి వినతిపత్రం అందజేయడం జరిగింది విషయం ఏమనగా అయిజ మండల పరిధిలో వివిధ గ్రామాలకు కల్వర్టు బ్రిడ్జ్ లనుగత పది సంవత్సరాల నుంచి కూడా ఏ ప్రభుత్వం ఇప్పు దున్న కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఏ ప్రజా నాయకులు కానీ పట్టించుకో వడం లేదు అందులో భాగంగా అయిజ నుండి మేడికొండ దారిలో ఉన్న పోలోన్ వాగు.అయిజ నుండి ఉత్తనూరు టి టి దొడ్డి గ్రామాల మీదుగా పంచముఖి వెళ్లాలంటే ప్రజలు చిన్న వర్షాలు వచ్చినా రెండు మూడు రోజులు చాలా ఇబ్బంది అయిజ నుండి ఆంధ్రకు అయిజ నుండి కర్ణాటక కు పైన ఉన్న రహదారులన్నీ జాతీయ రహదారులుఈ దారి వెంట వెళ్లాలంటే వివిధ గ్రామ ల ప్రజలకు ప్రాణం మీదికి వస్తున్నది. ఎందుకంటే వర్షం వచ్చినా రోజు నుండి నాలుగు ఐదు రోజుల వరకు ఎలాంటి ప్రయాణానికి రాకపోకలకు చాలా ఇబ్బంది కరం ఈ రహదారి వెంట విద్యార్థులు విద్యకు మరియు ప్రజలు వైద్యానికి రావాలంటేచాలా ఇబ్బందికరంగా ఉన్నాయి మొన్న వచ్చిన వర్షాలకు ఒక పల్లెటూరు నుండి ఒక గర్భిణీ తన ప్రసవం కోసం ఐజకు రావాల్సినటువంటి సమయంలో రాలేక ఆమె వచ్చిన వాహనం తిరిగి 40 కిలోమీటర్లుతిరిగి వచ్చినది మరి దీనిబట్టే అయిజ మండలంలో ఎలాంటి వాగులు ఉన్నాయి ఎలాంటి కల్వర్టు బ్రిడ్జిలు పూర్తికాలే దు అర్థం చేసుకోవాలి. ఈ విధంగా ఉన్నట్లయితే ప్రజలకు తన నిత్య అవసరాలకు వ్యాపారాలను విద్య వైద్యం వీటన్నిటికీ చాలా దూరం అవుతున్నారు కాబట్టి ఈ పై సమస్యలన్నీటిని వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేయడం జరిగినది. లేనిపక్షంలో భవిష్యత్తులో కల్వర్టు బ్రిడ్జిల దగ్గర పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకలు చేస్తామని ఈ కార్యక్రమం ద్వారా తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్సేన్ రావు ఐజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, ఉప్పల ముదిరాజ్ శంకరన్న రాముడు భీసన్న తదితరులు పాల్గొన్నారు.

## పంచమ సిద్ధిలింగేశ్వరస్వామి జన్మదిన వేడుకలు



**కృష్ణ మేజర్‌న్యూస్:** నేరడగం విరక్త మఠం శ్రీ పంచమ సిద్దలింగేశ్వరస్వామి 35వ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల మధ్యన కేక్ కట్ చేసి స్వామివారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం స్వామి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ సిద్ధిలింగేశ్వరస్వామి మఠంలో ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు. అదేవిధంగా నిత్యం భక్తులకు అన్నదాన ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ రాధ మహదేవ్, విరేష్,రాజు, ప్రధానోపాధ్యాయులు ఎస్ తాయప్ప, మల్లారెడ్డి, నాగరాజు, బాలప్ప, భీమ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



**నాగర్ కర్నూల్ ,మేజర్ న్యూస్:** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్, స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం లో శనివారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీ.డీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది యువకులు మత్తు పదార్థాల వంటి హానికారకమైన మత్తు పానీయాల వల్ల యువకుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామానికి చెందిన లస్కరి శ్రీనివాసులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయాన్ని తాండ్ర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సాయంగా 8వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు తన అనుచరుల ద్వారా అందజేశారు. మృతుని పిల్లల పై చదువులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుశీల, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ ఉప సర్పంచ్ మైబు యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ నిరంజన్, మల్లేష్ యాదవ్, పరుశరాములు, రమేష్, యాకుబ్, నారయ్య, ఈదమయ్య, రామస్వామి, ఎల్లమ్మ, జంగయ్య, ఖాజా, బుజ్జి ఉన్నారు.

## గుండెపోటుతో వైద్యుడు మృతి శ్రద్ధాంజలి ఘటించిన వైద్యులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సివిల్ సర్జన్ డాక్టర్ రాములు నాయక్ శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. గత కొన్ని రోజుల నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో డాక్టర్ రాములు నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, అనంతరం డాక్టర్ శివరాం మాట్లాడుతూ డాక్టర్ రాములు నాయక్ అకాల మరణం బాధాకరమన్నారు, ఈ కార్యక్రమంలో వైద్యులు యశోద, పాండురంగ, విష్ణు, శివకుమార్, నర్సింగ్ సూపర్డెంట్ శిరోమణి, హెడ్ నర్సు బాలమణి, జైయీామెర్సి, ఫార్మసిస్టులు మైఖేల్ మనోహర, కావ్య, నాగరాజు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కమీషనర్ ను సన్మానించిన బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మున్సిపల్ కమిషనర్ నర్శయ్యను శనివారం బిజెపి నాయకులు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు పట్టణం లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా గణేష్ ఉత్సవాల సందర్భంగా పారిశుధ్యం,వీధి దీపాలు,రోడ్ల మరమ్మతు పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోశల్ వినోద్,హిరణ్య గర్భస్వామి, మోగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు అండగా బిజెపి బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట బి కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు బిజెపి అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ భరోసా ఇచ్చారు.శనివారం నారాయణపేట మున్సిపల్ పార్క్ వద్ద చేపట్టిన భునిర్వాసితుల దీక్షలను మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులు భూమిని నమ్ముకుని జీవిస్తున్నారని అలాంటి భూమిని నిస్వార్థంగా జిల్లా రైతులకు జీవనం కల్పించేందుకు సిద్దంగా ఉన్నా ప్రభుత్వం అరకొర పరిహారం చెల్లించి భూములు లాక్కోవాలని చూడడం దారుణమని అన్నారు.ఎకరాకు కేవలం14 లక్షలు ఇవ్వడం అన్యాయం అన్నారు.ఉమ్మడి జిల్లాలోని లగచర్లలో ఎకరాకు 23 లక్షలు ఇచ్చి ఇక్కడ శాశ్వత సాగునీటి కోసం సేకరిస్తున్న భూములకు మాత్రం కేవలం 14 లక్షలు ఇవ్వడం సరికాదని అన్నారు.ఎకరాకు 25 లక్షలు ఇంటికి ఒక ఉద్యో గం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతులు చేసే పోరా టానికి బిజెపి సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకు లు,రైతులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు భక్తిని పెంచేలా నిర్వహించాలి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** ఏ ఉత్సవాలు అయినా భక్తిని పెంపొందించేలా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సూచించారు.శనివారం నారాయణ పేట పట్టణంలోని పత్తి బజార్ మంటపంలో ప్రతిష్టించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఎవరికి ఆటంకం లేకుండా జరుపుకోవాలని కోరారు. అనంతరం డీలర్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. పూజ, అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పి.వినోద్, సిద్ది వెంకట్ రాములు, గోపాల్ యాదవ్, శ్రీనివాస్, నిర్వాహకులు పాల్గొన్నారు.

## గణేష్ మందిర్‌లో ఎస్పి ప్రత్యేక పూజలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని దూల్ పేట గణేష్ మందిరంలో శనివారం జిల్లా ఎస్పీ యోగే ష్ గౌతమ్,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూల్ పేట యువజన సంఘం నిర్వాహ కులు ఈ సందర్భంగా ఎస్పీని శాలువా తో సత్కరించింది తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వర్యంలో నిర్వ హించిన అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంబించారు. త్సవాలకు జిల్లా పరి ధిలో పటిష్ట బందోబస్తు ఏర్పా టు చేయ డం జరుగుతుంద ని, సోషల్ మీడియా పై పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరి గిందని అన్నారు.ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ,పట్టణ అధ్యక్షుడు పోశల్ వినోద్ ,వి ఎచ్ పి,ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు యూరియా కష్టాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అన్నదాతకు యూరియా కష్టాలు తప్పడం లేదు.శుక్రవారం 600బస్తాల యూరియా సహకార సంఘం కార్యాలయానికి వచ్చిందని తెలుసుకున్న రైతులు,మహిళలు యూరియాను దక్కించుకోవాలని రాత్రి 1గంట నుంచే మండల కేంద్రంలోని సహకార సంఘం వద్ద నిరీక్షణ చేస్తూ బారులు తీరినట్లు రైతులు తెలిపారు.అరకొరగా వస్తున్న యూరియాను దక్కించుకోవాలని రైతులు,మహిళలు సైతం పెద్ద ఎత్తున సహకార సంఘం ఎదుట నిరీక్షణ చేశారు.కాగా సింగిల్ విండో కార్యాలయ సిబ్బంది ఉదయం 9గంటలకు రైతుకు రెండు బస్తాల చొప్పున యూరియా టోకన్లను అందజేశారు. దీంతో ఒకసారిగా రైతులు ఎగబడడంతో తోపులాట జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సొసైటీ వద్దకు చేరుకొని రైతులను క్యూ లైన్లలో నిలబడేలా చూశారు.కాగా కొంతమంది రైతులకే యూరియా లభించగా,యూరియా దొరకని రైతులు ఆవేదనతో తిరిగి వెళ్ళిపోయారు.

## ఓటర్ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ,

### ఓటర్ల లిస్టులో పేర్లు సరి చేయాలని ఎంపీడీవోకు వినతిపత్రం



**రేవల్లి(ఏదుల) మేజర్న్యూస్:** రెండు మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాలో ఎన్నికల కమిషన్ విడుదల చేసిన గ్రామ పంచాయతీల ఓటర్ మూసాయి దానులపై, రాజకీయ పార్టీల నాయకులతో ఆయా ఎంపీడీఓల ఆధ్వర్యంలో సమావేశంఏర్పాటుచేశారు.ప్రస్తుతం ప్రదర్శించిన ఆయా గ్రామాల జాబితాలో ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్లు, వార్డుల వివరాలను పరిశీలిం చి ఏవైనా మార్పులు, అభ్యంతరాలను. ఎంపీడీవోలు రేవల్లి నరసింహా రెడ్డి, ఏదుల రఘు రాములు అడిగి తెలుసుకున్నారు తెలుసుకున్నారు. అనంతరం ఏదుల చెన్నారం గ్రామంలో సుమారు 40 మంది ఓటర్ల పేర్లు తప్పులు న్నాయని, వాటిని సరి చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ ఎంపీడీవోకు వినతిప త్రం అందజేశారు. ఎంపీడీవో సిబ్బంది పలు పార్టీ నాయకులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. డిపిఓ శ్రీరాములు



**చారకొండ, మేజర్న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పోలింగ్ కేంద్రాలవద్ద ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిపిఓ శ్రీరాములు అన్నారు. శనివారం మండలంలోని కమాల్ పూర్ తాండ, గైరాన్ తండా గ్రామంలో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ నారాయణతో కలిసి పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కు గ్రామాల్లో ఓటర్ జాబితాను క్షుణంగా పరిశీలించాలని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో కూలిపోయిన ఇళ్లను గుర్తించాలని అన్నారు. శిథిలావస్థకు చేరి ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించి వారికి ప్రత్యమ్యాయం చూపించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ పనులు చేపట్టాలని ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి గద్వాల డీఎస్పీ పూజలు.

**- డీఎస్పీ మొగులయ్య కి ఘన స్వాగతం పలికిన 3వ వార్డ్ యూత్ సభ్యులు.**



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** పట్టణకేంద్రంలోని 3వ వార్డ్,దేవేందర్ కాలనీ నందు 3వ వార్డ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి మూడవ రోజు గద్వాల డిఎస్పి మొగులయ్య తో పాటు సీఐ టంగుటూరి శ్రీను, గద్వాల టౌన్ మరియు రూరల్ ఎస్సైలు కళ్యాణ్ కుమార్,శ్రీకాంత్ లతో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మట్టివినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని, ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, నవరాత్రి ఉత్సవాలకు ప్రతిఒక్కరూ పోలీస్ వారికి సహకరించి, పోలీస్ వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభాయాత్ర శాంతియుతంగా నిర్వహించుకోవాలని యూత్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ గంజిపేట్ రాజు,రఘు, కార్తీక్ గౌడ్,3వ వార్డ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ను ప్రారంభం చేసిన ఆదిత్య పరశ్రీ స్వామి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, వారి చేతుల మీదుగా ప్రారంభించి, నిర్వాహకులు మీసాల రామన్నకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీ శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామి గారు ఈ సందర్భంగా ఆదిత్య పరశ్రీ స్వామి మాట్లాడుతూ... రాజకీయ నాయకులకు, స్వచ్ఛంద సంస్థలకు, జానపదా గేయ కవులకు, కళాకారులతో, వివిధ మంచి మంచి పాటలు పాడిస్తూ, మీసాల రామన్న తనకంటూ ఒక గుర్తింపు పొందారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, స్వచ్ఛంద సేవ సంస్థలు, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, ప్రముఖ గాయకులు రచయిత కవి. కాక అంజన్న. కౌన్సిలర్ కళావతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వినోద్ కుమార్ గౌడ్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. కృష్ణయ్య, తెలంగాణ జానపద కళాకారుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు చీర్ల నాగేంద్ర సాగర్, లంబడి హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు శివనాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ధూంధాం కళాకా పాము నాగులు, సురేష్, గాయకుడు సంధ్యారాణి, శ్యామల, రచయిత ఉందేకోటి కృష్ణయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, కవులు కళాకారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో సమగ్ర వ్యాధి వైద్య శిబిరం



**చారకొండ: మేజర్ న్యూస్ :** స్వచ్ఛంద సేవ సంస్థల సహకారంతో శనివారం మండల కేంద్రంలో మండల వైద్య అధికారులు డాక్టర్ మంజు భార్గవి, డాక్టర్ సృజన ఆధ్వర్యంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్ ఓ భీమా నాయక్, తహాసిల్దార్ అద్దంకి సునీత, వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై శంషుద్దీన్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భీమా నాయక్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరమని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్య శిబిరంలో 73 మందికి క్షయ (టీబీ) పరీక్షలు చేయడంతో 11 మందికి పాజిటివ్ రావడంతో వీరిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ మంజు భార్గవి తెలిపారు. 200 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించగా 50 మందికి మధుమేహ ఉన్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో హెచ్ఐవి, క్షయ వ్యాధి, మధుమేహ, బిపి, జ్వరాలు, సర్ది, దగ్గు తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. మధుమేహ, బిపి, జ్వరం, సర్ది, దగ్గు వ్యాధులకు మందులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు . కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాసులు, ఎం పి హెచ్ ఓ ఎస్డీవి చారి, పి హెచ్ ఎన్ కృపమ్మ, డివిజన్ అధికారి శ్రీనివాసులు, డివిజన్ టీబీ అధికారి గౌరి, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఏఎన్ఎం అలివేలు, టెక్నీషియన్లు, ఆశ వర్కర్లు, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రాం గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గజ్జ యాదయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి భీముడు నాయక్, టిడిపి మండల అధ్యక్షుడు సందూరి శ్రీనయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యపై చర్చించాలి

**- రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి నోటిఫికేషన్స్ వేయాలి**

**- ఆనగంటి వెంకటేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి**




**పాలమూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో నిరుద్యోగ సమస్య పై చర్చించి జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి ఉద్యోగాలకై నోటిఫికెషన్స్ వేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువతకు ప్రతి ఒక్కరికి ?4000/ నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి నేటికీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అసలు నిరుద్యోగ భృతి అనే పేరు ప్రస్తావించకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగులను నేడు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. గొప్ప గొప్ప ప్రచార ఆర్భాటాలు నిర్వహిస్తూ ప్రకటనలకే పరిమితమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పి దరఖాస్తులను స్వీకరించి జూన్ రెండవ తేదీనే లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నేటికీ ఏ ఒక్కరికి కూడా పథకాన్ని అమలు చేయకుండా, నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు.ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్నిఅమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ సమస్యపై చర్చించి తక్షణమే నోటిఫికేషన్స్ వేయాలని లేనియెడల నిరుద్యోగులను కలుపుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎ. రాములు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రశాంత్, భానుప్రసాద్, ఆనంద్, అరవింద్,దస్తప్ప, సాయి, జగన్,మహేష్,మల్లేష్, జ్ఞానేశ్వర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మహబూబ్ నగర్ జిల్లా కమిటీ.

## పదవి విరమణ పొందిన ఎస్సై రావుల బాల కిష్టయ్యను ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ



**గద్వాల మేజర్‌న్యూస్:** శనివారం పదవి విరమణ పొందిన సి.సి.ఎస్. పోలీస్ స్టేషన్ ఎస్సై రావుల బాలకిష్టయ్యను జిల్లా ఎస్పీ తమ ఛాంబర్‌లో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారానే పోలీస్ శాఖకు, వ్యక్తులకు తగిన గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1989లో బాల కిష్టయ్య కానిస్టేబుల్ గా నియామకమై, తర్వాత కాలంలో హెడ్ కానిస్టేబుల్‌గా, ఎ.ఎస్సైగా మరియు ఎస్సైగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం సి.సి.ఎస్. పోలీస్ స్టేషన్ నందు ఎస్సై గా ఎంతో బాధ్యతగా విధులు నిర్వహించారని, దాదాపుగా 36 సంవత్సరాలు పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేయడం పోలీసు శాఖలో తీరని లోటు అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. సతీష్ గారు, సి.సి.ఎస్. గద్వాల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సి.సి.ఎస్. పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు రిటైర్డ్ అవుతున్న ఎస్సై కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల గ్రామంలో సొంత ఖర్చులతో ప్రజాసేవ చేస్తున్న ముదిరాజ్ శంకరన్న



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఉప్పల గ్రామంలో సొంత ఖర్చులతో ప్రజాసేవ చేస్తున్న బిజెపి కార్యకర్త ముదిరాజ్ శంకరన్న ను బిజేపీ జోగులాంబగద్వాల జిల్లా స్థానిక సంస్థల కన్వీనర్ ఎస్ రామచంద్ర రెడ్డి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు ముదిరాజ్ శంకరన్న తాను ఉండే చిన్న రేకుల కొట్టంలో ఉన్న అయినా గ్రామంలో డ్రైనేజీలు గ్రామానికి సంబంధించిన నూతన సావిడి నిర్మాణం కు పునుకొని పనులు ప్రారంభం చేయడం ఉప్పల గ్రామం నుండి అయిజ వరకు రోడ్లు డస్టు సిమెంటు వాటర్ ట్యాంకు జెసిబి మరియు డోజర్ల సహాయంతో ఇలా 12 లక్షల వరకు తన సొంత ఖర్చులతో సేవ కార్యక్రమం అందిస్తున్న వ్యక్తి మన శంకరన్న ఇలాంటి వ్యక్తి ఇలాంటి పనులు చేస్తున్నందుకు గ్రామ ప్రజలు మరియు అందరు కూడా సపోర్ట్ చేయాలి మిగతావారు కూడా ఇలాంటి గ్రామాల అభివృద్ధి కోసమై పాటుపడి ఇలాంటి సేవలు ప్రజలకు అందించాలని కోరుకుంటున్నాం శంకర్ ను స్ఫూర్తి గా తీసుకొని మిగతా జిల్లా లో మిగతా కార్యకర్తలు వారికి తోచిన సహాయం చేయాలని వారు కోరారు. అదేవిదంగా రాష్ట్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ఆలస్యం వలన 15 వ ఆర్థిక సంగం నిధులు రాక గ్రామాలలో అభివృద్ధి కుంటు పడింది అని అన్నారు వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ మునిసిపల్ ఎన్నికలునిర్వహించి కేద్రం నుండివచ్చే నిధుల ద్వారా గ్రామాలు పట్టణాలు అభివృద్ధిచేయాలనీ అన్ని గ్రామాలలో ముదిరాజ్ శంకరన్న చేయడం కష్టం అని జిల్లా బీజేపీ ఎన్నికల కన్వీనర్ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఐజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ స్వామి ఐజ టౌన్ ఉపాధ్యక్షులు నాగరాజ్ స్వామి ఉప్పల ముదిరాజ్ శంకరన్న మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల రక్షనే తమ ద్వేయం : జిల్లా ఎస్పీ డి జానకి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** చిన్న చింతకుంట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ సీసీ కుంట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ సిబ్బంది విధులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బంది సేవలపై ఏవైనా సమస్యలు ఉంటే తాము పరిశీలిస్తామని, విధుల విభజన (ఫంక్షనల్ వర్టికల్స్) ప్రకారం సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఫిర్యాదుదారులందరికీ సమానంగా సేవలందించాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని సూచించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లను నవీకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ప్రతి కేసులో నాణ్యత మరియు పారదర్శకతతో విచారణ జరిపి, శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. ట్రాఫిక్ పట్ల ప్రతి పోలీస్ అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు మరియు లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న వారికి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల రక్షణే తమ ధ్యేయమని, అందుకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రామకృష్ణ, సీసీ కుంట సబ్ ఇన్స్ స్పెక్టర్ రామ్ లాల్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలోపాలు సరిచేయాలని ఎంపీడీవోకు బిజెపి నేతల వినతిపత్రం.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పెద్దకొత్తపల్లి మండలంలోని గ్రామపంచాయతీల వార్డులను పరిశీలించి ఓటర్ జాబితాలో ఉన్న పొరపాట్లను సవరించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి దేశమోని పరశురాముడు, తిరుమల్ యాదవ్ మండలాభివృద్ధి అధికారి నాగేంద్రానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తప్పులేని ఓటర్ జాబితా ద్వారా ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, అధికార యంత్రాంగం పట్ల ప్రజల విశ్వాసం పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఏడిఈ సందపాగ రాజశేఖర్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు కొమ్ము సురేష్



**కొత్తకోట రూరల్ మేజర్న్యూస్:** కొత్తకోట పట్టణ కేంద్రం చెందిన సందేపాగ రాజశేఖర్ గత 33 సంవత్సరాలుగా ఏడిఈగా తెలంగాణ ట్రాన్స్కో లో సేవలందించి అందరి మన్నలను పొందిన సందపాగ రాజశేఖర్కు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ విరమణ తర్వాత వారి జీవితకాలం ప్రశాంతంగా ఉండాలని పలువురు ప్రశంసించారు. కార్యక్రమానికి హాజరైన కొమ్ము సురేష్ రాజశేఖర్ కు శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల సామర్థ్యాలను మెరుగు పరచాలని డిఈఓ రమేష్ కుమార్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సులభరీతిలో విద్యా బోధన జరగాలని చెప్పారు, చిన్న ముద్దునూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం డీఈఓ ఆకస్మిక తనిఖీ చేశారు, తరగతి గదులు సందర్శించి విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు, విద్యార్థుల సామర్థ్యాలు, వారిలో విషయ పరిజ్ఞానం పరిశీలించారు, ప్రణాళిక తో పాఠాలు బోధించి విద్యార్థుల సామర్థ్యాలు మరింత మెరుగుపరచాలని డిఈ ఓ ఉపాధ్యాయులకు సూచించారు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానం రద్దు చేయాలంటూ పిలుపు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఉద్యోగులకు శాపంలా మారిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పిఆర్టియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్కులో జరగనున్న మహాధర్నను విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు కోరం గోవర్ధన్ పిలుపునిచ్చారు. పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగులకు టెన్షన్గా మారిందని, పనికిరాని ఈ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు తమ ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఊట్కూర్ బాలికల ఉన్నత పాఠశాలలో మహాధర్నకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, గౌరవ మండల విద్యాధికారిణి మాధవి, కళాశాల ప్రిన్సిపల్, జిహెచ్ఎం కుసుమ పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యాయులు భాస్కర్, అబ్దుల్ సలాం, ఆనంద్, కాసిం, విక్టర్ పాల్, చంద్రశేఖర్, శివరాజ్, సంతోష్, బాలు, రామేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, ఆనంద్, హాజీ బాబా, మమత, మంజుల, సీఆర్పీలు భీమన్న, మహేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ సూచించారు. శనివారం మండలంలోని కున్సి పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతిరోజు మెను ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. పరిశుభ్రమైన వంట పాత్రలు, నాణ్యత కలిగిన ఆహార పదార్థాలతో భోజనం ఏర్పాటు చేయాలని వంట నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు సూచించారు. అనంతరం పాఠశాల రికార్డు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నర్సిములు, నరేందర్, ఖాసీం అలీ,నాగేష్, సౌమ్య, పాల్గొన్నారు.

## బాంబు స్క్వాడ్, పోలీసులు తనిఖీలు



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం ఊట్కూర్ మండలంలో బాంబు డిస్పోజల్ పోలీస్ బృందం, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. గణేష్ మండపాలు, ప్రార్థన మందిరాలు, నిమజ్జనం జరిగే చెరువు పరిసరాలు, ప్రధాన చౌరస్తాలు, పులిమామిడి, మగ్దుంపూర్, బిజ్వార్ గ్రామాల వద్ద ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా అనుమానాస్పద బ్యాగులు, వాహనాలు కనిపించిన పక్షంలో వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంలో ప్రజలు శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని, పోలీసుల తనిఖీలకు సహకరించాలని ఆయన కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్లు అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు చెందిన 16 మంది లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్లను అందజేశారు. దీంతో పాటు 18 మంది కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సంబంధించిన వారికి నాయకులు అందించడం జరిగింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గతంలోనూ ఇందిరమ్మ ఇండ్లు పేదలకు కట్టించామని, తాజాగా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు పేదలకు మంజూరు అవుతున్నాయని, వాటిని వీలైనంత త్వరగా కట్టి లబ్ధిదారులు ఐదు లక్షల రూపాయలను అకౌంట్లలో జమ చేసుకోవాలని సూచించారు. ఇటు వైద్య పరంగా గతంలో ఎన్నడూ లేనంతగా పేద ప్రజలకు ఎక్కువ స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించి, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, వార్డ్ ఆఫీసర్స్, కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, టౌన్ అధ్యక్షుడు ఏ రవికుమార్, గొల్లపల్లి నారాయణ , వల్లంపల్లి లక్ష్మణ్, మహమ్మద్ షాలం , బోయ వెంకటేష్, కట్ట వెంకటేష్, ఫయాజ్, వాకిటి శ్యామ్, గుంతల్లి శివకుమార్, రవికుమార్, కల్లూరి గోవర్ధన్, బోయ నరసింహ, మోగులప్ప ,బహదూర్, ఉప్పరపల్లి కురుమయ్య, అశోక్ ,కొత్త గార్లపల్లి అశోక్ గౌడ్, నరసింహ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో రోగి సాయకులకు అన్నప్రసాద పంపిణీ - మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి.



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వినాయక చతుర్థి సంబరాల్లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శనివారం రోగి వెంట ఉన్న సహాయకులకు అన్నప్రసాద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి ఉషారాణి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమని అన్నారు. వైద్యులు నర్సింగ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది సమన్వయంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ సివిల్ సర్జన్ డాక్టర్ రవిశంకర్ నాయక్ ప్రారంభించారు. మొదటగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన మహాగణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.తీర్థ ప్రసాదల పంపిణీ అనంతరం నర్సింగ్ ఆఫీసర్లు సిబ్బంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి వెంట ఉన్న సహాయకుల అందరికీ అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవి శంకర్ నాయక్, డాక్టర్ పి.పూర్ణిమ, నర్సింగ్ ఆఫీసర్లు ఎం ఆనంద్ కుమార్, ఎంకిరణ్, జానకి దేవి, కవిత, రాధ, కావేరి, సుమలత, విజయ, అంజనేయులు, అనిత, కృష్ణవేణి, నాగమణి, అరుణ్ కుమార్, మన్మోహన్ రెడ్డి, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి, మెడికో సోషల్ వర్కర్స్ డి.బాలమ్మ, విజయలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి రూపాయలు 30,000 వేల ఆర్థికసాయం అందజేత



**తెలకపల్లి మేజర్న్యూస్:** మండలపరిధిలోని వట్టిపల్లి గ్రామంలో శనివారం అనారోగ్యానికి గురైన యువకుడు మల్లికార్జున్కు రూ. 30,000 నగదు ఆర్థిక సహాయం చేశారు, బాధితుడు బ్రెయిన్ ట్యూమర్ కు గురయ్యాడు. కాచిగూడలోని ప్రైవేట్ఆస్పత్రిలో చికిత్స పొందారు, రూ. 6 లక్షలు పైగా ఖర్చు కావడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు, విషయం తెలుసుకుని గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు కలిసి తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డా. కురుమూర్తి, శ్రీరాములు, వేణు మాట్లాడుతూ బాధిత మల్లికార్జున్ ను దాతలు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి : జాన్ సుధాకర్ మండల వ్యవసాయ అధికారి : మణిచందర్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో రైతులకు నానో యూరియా పైన జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ అలాగే మండల వ్యవసాయాధికారి మణిచందర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా సాగు చేస్తున్న ప్రతి పంటపై నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నత్రజని వినియోగ సామర్థ్యంను గణనీయంగా పెంచుతుంది.మొక్కల పెరుగుదల, అధిక దిగుబడి, పంట నాణ్యతను మెరుగుపరుస్తుంది,నేల మరియు నీటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. సాధారణ యూరియాపై ఆధారాన్ని తగ్గించి, రైతుకు వ్యయాన్ని తగ్గిస్తుంది. పర్యావరణహితం %-% నత్రజని లీచింగ్ తగ్గి మట్టి , నీటి కాలుష్యం తగ్గుతుంది అని తెలిపారు.వ్యవసాయ రంగం నుండి వచ్చే హరిత గృహ వాయువుల ఉద్గారాలు తగ్గించడంలో సహాయపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మణిచందర్, బాలాజీ ప్రసాద్ వ్యవసాయ విస్తరణ అధికారులు అజయ్, నరేష్, మండల రైతులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పని యూరియా తిప్పలు



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు సకాలంలో ఎరువులు అందేలా చూడాలని కోరుతూ శనివారం స్థానికంగా నాయకులు ఏవో గణేష్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. రైతులు కష్టాల్లోనుంచి బయటపడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, బిజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎం. భరత్ కుమార్, మాజీ ఎంపిటిసి సభ్యులు కిరణ్, సీనియర్ నాయకులు ఆశప్ప, వెంకటేష్, నరసింహ గౌడ్, ప్రతాపరెడ్డి, లక్ష్మణ్, గోపాల్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### సివిల్ రైట్స్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించిన తాసిల్దార్ నరేందర్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మార్లబీడు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ నరేందర్ మాట్లాడుతూ ప్రజల పౌర హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి పౌరుడు తెలుసుకొని ఉండాలని. నిరక్షరాస్యత, పేదరికం, బాల్య వివాహాలు అరికట్టాలని కుల, మత, జాతి,ప్రాంత భేదాలు లేకుండా గ్రామాల్లో రెండు గ్లాస్‌ల పద్ధతి లేకుండా సమాన అవకాశాలు కల్పిస్తూ అన్నదమ్ముల లాగా కలిసి, మెలిసి ఉండాలని.యువత మద్యం వైపు కన్నెత్తి చూడకూడదు, తాగి గ్రామాల్లో ఆరోగ్యం పాడుచేసుకొని కిడ్నీలు,లివర్, క్యాన్సర్ వంటి అనేక రోగాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో రెవెన్య సిబ్బంది గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

### వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ బి.వెంకట రాములు,

### శాలువతో ఘనంగా సన్మానించిన గ్రామ పెద్దలు అనంత రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని ఖమ్మం పాడు గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో వినాయకుడిని ఏర్పాటుచేసిన శుభ సందర్భంగా వారి ఆహ్వానం మేరకు మండల విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ బి.వెంకట రాములు హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పాడు గ్రామ పెద్దలు అనంత రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ బి. వెంకట రాములకు,సిబ్బంది విద్యుత్ స్పార్ట్ బిల్డర్ బివి. రాములు కు శాలువతో ఘనంగా సన్మానం చేశారు.

## సజావుగా జరుగుతున్న యూరియా పంపిణీ: మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం లాల్ కోట చౌరస్తా దగ్గర తీలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం వద్ద యూరియా కోసం రైతులు రద్దీగా ఉన్నందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య రైతులకు టోకెన్లు అందించి యూరియా పంపిణీ సజావుగా జరుగుతుందని మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.

## వినాయక చవితి సందర్భంగా సిందనూరు గ్రామ యూత్ కు ఒక లక్ష 116 లు ఇచ్చిన మూలగుండం శివరామకృష్ణ

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మండల పరిధిలోని సిద్దనూరు గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలకు గ్రామ యూత్ ఉత్సాహంతో పండుగను జరుపుకోవాలని వారి ఆకాంక్షను స్వాగతిస్తూ గ్రామంలో ఉన్న తొమ్మిది గ్రూపుల యువతకు అక్షరాల్లో లక్ష 116 లను బహుమతిగా ఇవ్వడం జరిగింది. దీనికి గ్రామ యూత్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వినాయకునికి చందా ఇవ్వడమే కాక వారిని ప్రోత్సహిస్తూ యువతను సద్మా మార్గంలో నడిపి ఎందుకు కృషి చేస్తున్న మూలగుండం శివరామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహా ధర్నాకు ఉపాధ్యాయులు తరలి రావాలి

### - పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్.



**మహబూబ్నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆశని పాతంగా మారిన సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు వచ్చేనెల సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మహా ధర్నాకు ఉపాధ్యాయులను సమాయత్తం చేస్తూ శనివారం దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లిలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల ఆవరణలో గోడపత్రికను, నినాదాల కార్డులను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ పిఆర్‌టియుటిఎస్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి నేతృత్వంలోని పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అధ్యకులు గుండు లక్ష్మణ్ , ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డిల సారథ్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాకు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లా నుంచి ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్న సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసేంత వరకు పిఆర్‌టియు పోరాటం చేస్తుందని అన్నారు. సిపిఎస్ రద్దుయే ప్రధాన లక్ష్యంగా మొదటి నుంచి పోరాటం చేస్తున్న సంఘం ఏదైనా ఉందంటే ఆ సంఘం పిఆర్‌టియుటిఎస్‌ది మాత్రమేనని అన్నారు. పిఆర్‌టియుటిఎస్ సెప్టెంబర్ ఒకటిన నిర్వహించే మహా ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్‌యం అస్రఖాద్రి, ప్రాథమిక పాఠశాల హెచ్‌యం ఎస్.కల్పన, ఉపాధ్యాయులు దోమ శంకర్, మదన్ మోహన్, తూడి నాగేశ్వర్ రెడ్డి, కావాలి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకారుపాములలో ఘనంగా వినాయక నవరాత్రి వేడుకలు.

### - బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని పెద్దకారుపాముల గ్రామం భక్తి శ్రద్ధలతో నిండిపోయింది. జై భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం గ్రామస్తులంతా కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సందడి, మంగళవాయిద్యాల నాదం, హారతులతో కార్యక్రమం అర్ధరాత్రి వరకు కిక్కిరిసిపోయింది. పూజా కార్యక్రమం అనంతరం సొంటె భాస్కర్, నీల జగదీశ్వర్, మల్లిఖార్జున్ సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పరమాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ %వీూజ% కావలి ఆంజనేయులు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపూరి విష్ణు ప్రత్యేకంగా హాజరై మాట్లాడారు. వినాయక ఉత్సవాలు గ్రామ ప్రజల ఐక్యతను, సంప్రదాయాలను ప్రతిబింబిస్తున్నాయని, యువత సక్రమంగా నిర్వహించడం ఆనందకరమని వారు అభినందించారు. గ్రామ యువతలో భజరంగ్ దళ్ సభ్యులు సాలె సుదర్శన్, పూరి యాదయ్య, కావలి శ్రీశైలం, కావలి రాజు, కావలి లింగస్వామి, కావలి వెంకటేష్, కావలి మల్లేష్, కావలి యాదగిరి, గడ్డికోపుల రాముడు, అరిగెల మహేష్, కొల్లే శేఖర్, అరిగెల వెంకటేష్, కోడేటి కృష్ణ, ఎండి మహమూద్, గడ్డికోపుల రాధిక తదితరులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు అందరూ ఒకే వేదికపై చేరి ఉత్సవాల్లో పాల్గొనడం గణనాథుడి కరుణ అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. వచ్చే రోజుల్లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కూడా జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటినుండే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.

### - అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్య నాయక్.



**వనపర్తి మేజర్ న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధిత శాఖల అధికారులు ఇప్పటినుంచే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ళకి సంబంధిత శాఖల అధికారులు ఇప్పటినుంచే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సీజన్లో వరి ధాన్యం కొనుగోళ్ల కోసం పిఎసిఎస్, ఐకెపి, మెప్మా ద్వారా 414 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేయాలన్నారు. సన్న రకం దొడ్డు రకం కలిపి నాలుగు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉన్నట్లు తెలిపారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ ఏ రకం రూ. 2389, కామన్ రకం రూ. 2369 గా ఉందన్నారు. హార్వెస్టింగ్ మొదలయ్యేనాటికి వరి ధాన్యం కొనుగోలు చేసే విధంగా అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. వరి కొనుగోలు పీపీసి ఇన్చార్జిలకు కమిషన్ విడుదల: ఖరీఫ్ 2023 -24 సీజన్ కు సంబంధించి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసిన పిపిసి ఇన్చార్జిలకు క్వింటాలుకు రూ. 32 చొప్పున రూ. 6.06 కోట్ల కమిషన్ మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా రబీ 2023 24 సీజన్ కు సంబంధించి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసిన పిపిసి ఇన్చార్జిలకు క్వింటాలుకు రూ. 32 చొప్పున రూ.2.79 కోట్లు కమిషన్ మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఇందుకు సంబంధించిన చెక్కులను పౌరసరఫరాల డిఎం, పౌరసరఫరాల అధికారి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు అందజేశారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం జగన్మోహన్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డీఏవో ఆంజనేయులు గౌడ్, డి సి ఓ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ లో గణేష్ శోభాయాత్ర మార్గం పరిశీలించిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ శనివారం ఉదయం ఊట్కూర్ మండల కేంద్రంలోని భవాని ఆలయంలో భవానీమాత, వినాయకుని దర్శనం చేశారు. అనంతరం గణేష్ శోభాయాత్ర నిమజ్జన రూట్‌ను స్వయంగా పరిశీలించారు. వివేకానంద చౌరస్తా%-%పంచమసీద్%-%మాగ్దూం పూర్ చౌరస్తా%-%భవాని మందిరం%-%బస్టాండ్%-%దేవినగర్%-%కార్గిల్ చౌరస్తా మీదుగా ఊట్కూర్ పెద్ద చెరువుకు వెళ్లే మార్గాన్ని ఎస్పీ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఉన్న విద్యుత్ వైర్లు, చెట్లు%-%ముళ్లకంచెలు తొలగించాలనీ, గుంతలు పూడ్చివేయాలని, చెరువు వద్ద లైటింగ్, భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు చెరువులోకి దిగకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. పెద్ద విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్ ఏర్పాటు చేయాలన్న ఉత్సవ కమిటీ అభ్యర్థనపై కలెక్టర్‌తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 4న జరగనున్న నిమజ్జన సందర్భంగా పటిష్ట బందోబస్తు కల్పిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. శోభాయాత్రలో యువతను కమిటీ సభ్యులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అలాగే ప్రజల ఆరోగ్య రక్షణార్థం డీజేలకు అనుమతి లేదని, అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ రామ్‌లాల్, ఊట్కూరు ఎస్సై వి రమేష్, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అరవింద్ కుమార్, భరత్ అడ్వకేట్, మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు ఎం. భరత్, అనిల్, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెస్‌తో మేధాశక్తి పెంపుదల



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థుల మేధాశక్తి పెంపొందించేందుకు చెస్ దోహదపడుతుందని పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం అధ్యక్షులు రవిప్రకాష్ అన్నారు. పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం, చెస్ నెట్వర్క్ టీం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చెస్ బోర్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ అధ్వర్యంలో చెస్ బోర్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ ఫోరం అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులను చదరంగం క్రీడవైపు ఆసక్తి పెంచాలనే ఉద్దేశంతో చెస్ బోర్డులు పంపిణీ చేశామన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడలు వైపు ప్రోత్సాహించాలని సుచనలు, సలహాలు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఆనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన కున్సి,ముడుమాల్ పాఠశాలల విద్యార్థులను ,క్రీడలకు ప్రోత్సాహించిన పీఈటీ మీనాకుమారి, సౌమ్య లను వారు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చెస్ బోర్డులు అందజేసిన ఎన్ఆర్ఐ ఫోరం అధ్యక్షులను ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, ప్రతినిధి శ్రీకాంత్, శ్యామ్, హై స్కూల్ హెడ్మాస్టర్ కిషోర్ కుమార్,కున్సి ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొలిచిన మొక్కలు.. మురిసిన మనసులు...



**కోస్గి మేజర్ న్యూస్:** చేయు చేయి కలుపుదాం చెట్లను మనమే పెంచుదాం... అనే నినాదంతో చిన్నారులు చేసిన ప్రయత్నం ఫలించింది. వెదజల్లిన విత్తన బంతులు మొలకెత్తి మొక్కలుగా మారడంతో చిన్నారుల మనసులు మురిసిపోయాయి. కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ, హరిత విప్లవ మండలి సంయుక్తంగా అమలు చేస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వయంగా 50 వేల విత్తనబంతులు తయారుచేశారు. వేప మర్రి, మేడి, జువ్వి, జామ, సపోటా, రేల నెమలి నార, దిరిశన సీతాఫలం, ఇప్ప తుమ్మ నేరేడు, రేగు, వంటి సేకరించిన విత్తనాలు ఉపయోగించి తయారు చేసిన విత్తన బంతులను భద్రంగా అందమైన అట్ట పెట్టేల్లో ఉంచి ఆసక్తిగల ప్రకృతి ప్రేమికులకు, అటవీశాఖ సిబ్బందికి అందించారు. అటవీప్రాంతాల్లో పచ్చదనం పెంచడం కోసం కోస్గి మండలం బోలవానిపల్లి, మద్దూర్ మండలం నందిపహాడ్, నారాయణ పేట మండలం ఎక్లాస్ పూర్ కొడంగల్ మండలం చిట్లపల్లి, బషీరాబాద్ మండలం ఎక్మయి అటవీ ప్రాంత గుట్టల్లో విత్తన బంతులను వారం రోజుల కిందట వెదజల్లారు. కాగా వరుస వర్షాలతో అవి మొలకెత్తినట్లు చిన్నారులు గుర్తించి సంబురపడ్డారని యంగ్ ఎర్త్ లీడర్స్ సమన్వయకర్త వార్ల మల్లేశం తెలిపారు.

## భూ నిర్వాసితులకు మద్దతుగా బీజేపీ నాయకులు
### బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు : నాగురావు నామాజీ
### బీజేపీ జిల్లా అధ్యక్షులు : కె సత్యయాదవ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో నారాయణపేట–కోడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు మద్దతుగా బీజేపీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు కె సత్య యాదవ్ మరియు నాగురావు నామాజీ పాల్గొని వారు మాట్లాడుతూ రైతులకు న్యాయమైన డిమాండ్ తో కూడిన ఎకరానికి 30–40 లక్షల రూపాయలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రజల భూములు తీసుకొని కొడంగల్ ప్రజల భూములకు నీళ్లు అందించి సస్యశ్యామలం చేయటం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న కృషి మేము కూడా మద్దతు ఇస్తున్నామని తెలిపారు.మేము కానీ మా రైతులు కానీ ప్రాజెక్ట్ కి వ్యతిరేకం కాదని,కానీ మా కడుపు కొట్టాలని చూస్తే మాత్రం ఊరుకోమని హెచ్చరించారు. ఇకనైనా స్థానిక ఇక్కడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ఇంటి ముందు కూర్చొని మా రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంజీవ్ గౌడ్ ,కార్యకర్తలు ,రైతులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనది

**- సమాజసేవ చేసే జర్నలిస్టులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి**

**- పేటలో జర్నలిస్టుల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జర్నలిస్టు వృత్తి సమాజంలో ఎంతో బాధ్యతయుతమైనదని, ప్రజల సమస్యలను పరిష్కరింప చేయడంలో వారి పాత్ర ఎంతో కీలకమని, అలాంటి జర్నలిస్టులు ప్రజలకు సేవ చేయాలంటే ఆరోగ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయూ) ఆధ్వర్యంలో నారాయణపేట లైన్స్ క్లబ్, హైదరాబాద్ మలక్ పేట్ యశోద హాస్పిటల్, శ్రీ నేత్రా సనత్ నగర్ వారి సహకారంతో జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్ లో శనివారం జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నలుగురు వైద్య నిపుణులతో కూడిన 12 మంది మలక్ పేట్ యశోద ఆస్పత్రి వైద్య బృందం ఇక్కడికి వచ్చి జర్నలిస్టులకు, వారి కుటుంబీకులకు వైద్య పరీక్షలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని, ఇదో అద్భుత కార్యక్రమమని ఐజేయూ యూనియన్ సభ్యులను ఆమె అభినందించారు. జర్నలిజం అనేది ఒత్తిడి తో కూడుకున్న వృత్తి అని, వార్తా సేకరణలో నిమగ్నమై సమయానికి తినకుండా జర్నలిస్టులు పని చేస్తారని, ఇలాంటి శిబిరాల సమయంలో వారు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా గుండె కు సంబంధించిన పరీక్షలు తప్పక చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రజల కోసం సేవ చేయాలంటే ముందు వారికి ఆరోగ్యమే ప్రధానం అన్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని జర్నలిస్టులు నికార్సైన వార్తలు ఇవ్వాలని తెలిపారు. పోర్ట్ ఎస్టేట్ లో (శాసన సభ, కార్య నిర్వాహక శాఖ, న్యాయ వ్యవస్థ) మీడియా నాలుగవది అని ఆమె గుర్తు చేశారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది చాలా బాధ్యతతో చేసే పని అన్నారు. పోర్ట్ ఎస్టేట్ గా పిలువబడే మీడియా మిగతా మూడు వ్యవస్థలు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా అని చూస్తుందన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, ఏదైనా రుగ్మత వచ్చినప్పుడే హాస్పిటల్ కు వెళ్తారని, కానీ అలా కాకుండా ఆరు నెలలు,లేదా సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖలో మెన్ పవర్, వెహికల్ పవర్ ఉంటాయన్నారు. శరీరం కూడా ఒక ఆర్గానిక్ యంత్రం లాంటిదని, దానికి పరీక్షలు అవసరమన్నారు. ఈసీజీ, టు డీ ఇకో, రక్త పరీక్షల లాంటి బేసిక్ పారామీటర్స్ చూసుకోవాలన్నారు. ఒత్తిడితో కూడిన ఈ వృత్తిలో ఆహారపు అలవాట్లు, దినచర్య అలవర్చుకోవాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో జర్నలిస్టులతో పాటు వారి కుటుంబీకులు పరీక్షలు చేసుకోవడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయూ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, యశోద ఆసుపత్రి వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఐ జే యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ.. ఒకప్పటి జర్నలిజానికి, నేటి జర్నలిజానికి చాలా మార్పు వచ్చిందని, పోటీ తత్వం పెరిగిందని తెలిపారు. జర్నలిస్టులు ఉచిత సేవ చేస్తూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా కేవలం పేరు కోసం వార్తలు ఇస్తుంటారని తెలిపారు. ఇదో పవిత్రమైన వృత్తి అని, జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ సూచన మేరకు నారాయణపేటలో యూనియన్ ఆధ్వర్యంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా ప్రాబల్యం ఎక్కువైందని నిజా నిజాలు తెలియకుండా వార్తలను వ్యాప్తి చేస్తున్నారన్నారు. జర్నలిజం నైతిక విలువలను కాపాడుకునేందుకు వచ్చే నెల జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులను నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జర్నలిస్టులు ఆరోగ్యంగా ఉంటేనే మంచి వార్తలు ఇవ్వగలుగుతారనరు అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలతోపాటు మిగతా ముఖ్యులను యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. చివరగా కలెక్టర్, ఎస్పీ కలిసి శిబిరంలో ఏర్పాటుచేసిన ఈసీజీ టుడి ఇకో పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించి, శిబిరంలో ఉన్న మిగతా అన్ని వైద్య పరీక్షల కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎంఏ రషీద్, టి యు డబ్ల్యూ జే ఐజే యూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోయిలకొండ నారాయణరెడ్డి, శివశంకర్, యూనియన్ వైద్య విభాగ కన్వీనర్ గద్వాల సంజీవ్ కుమార్, సభ్యులు నక్క శ్రీనివాస్, గణప రఘు, రాజేష్ కుమార్, సులిగం సురేష్ , ఆర్ నర్సింహా తో పాటు యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యం చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గం..




**కోస్గి మేజర్ న్యూస్:** లక్ష్యాలను సాదించాలంటే చదువుఒక్కటే మార్గమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్ అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్, జూనియర్ విద్యార్థుల క్రీడల జెర్సీ పంపిణీ చేశారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా ఉన్నత పాఠశాల 40 మంది విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ షర్ట్స్ అందజేసినట్లు ఆయన తెలిపారు. నిర్దేశిత లక్ష్యలను చేరుకోవాలంటే విద్యనే అన్నిటికీ మూల కారణమని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే అందుకు విద్య ఒక్కటే మార్గం అంతేకాకుండా ఉన్నతమైనటువంటి చదువులు చదివేందుకు ఏ అవసరం వచ్చిన విద్యార్థుల కు అండగా ఉంటామని అన్నారు.అనంతరం గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ మాట్లాడుతూ ఈ యొక్క పాఠశాలలోనే చిన్నప్పుడు చదువుకున్నానని ఈ యొక్క పాఠశాలకు ఏ అవసరం ఉన్న అన్ని రకాలుగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు కల్పిస్తామని అన్నారు. పాఠశాలలో అదనపు గదులు మరుగుదొడ్లు, వంటగది, అవసరమైన మేరకు ఉపాధ్యాయుల భర్తీ కొరకు జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా కోస్గి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కోడిగంటిహరి అన్నపూర్ణ పాఠశాలకు గోడ గడియారాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో కోస్గి మాజీ అధ్యక్షులు పూర్ణచంద్ర యాదవ్, కోశాధికారి కృష్ణ గౌడ్,సభ్యులు చల్ల శ్రీరాములు, కొటాల్ శంకర్, వార్ల బాలరాజ్,సురేష్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటేశ్వరి తోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఓటర్ ముసాయిదాపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం



**మాగనూర్ మేజర్ న్యూస్ :** ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో ఓటర్ లిస్ట్ ముసాయిదా జాబితా పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సంబంధించిన గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పన రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలు ఉన్న అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధంగా గ్రామపంచాయతీలలో వార్డుల వారీగా ఓటర్ జాబితా సిద్ధం చేసి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించమన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న ఏమన్నా సందేహాలు, అభ్యంతరాలు ఉన్న దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కుర్వ వీధిలో ఏర్పాటు చేసిన గణనాథుని శుక్రవారం సాయంత్రం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.నిర్వహకులతో కలిసి చిన్నారుల నృత్య ప్రదర్శన వీక్షించారు.ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో వినాయకుని పూజలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు పొందాలని, గణనాథుని ఆశీర్వాదంతో రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,పటేల్ శ్రీనివాసులు,తాజా మాజీ కౌన్సిలర్ కబీదాసు అనిత నర్సిములు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, సద్దనోనిపల్లి గోపాల్,ఆనంద్ గౌడ్, బరాస ఆంజనేయులు, మద్దిలేట్టి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్,గుడ్డందొడ్డి నర్సిములు, అయ్యప్ప, జంగిలప్ప,అశోక్ సాగర్,జమ్మన్న,గొమ్మరి నర్సిములు,వినోద్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ చిన్నారులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేసిన కలెక్టర్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ని సుభాష్‌రోడ్ వద్ద గల బాలసదనం(అనాథఆశ్రమం) చిన్నారులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం స్పోర్ట్స్ డ్రెస్ లను అందజేశారు. సదనం లోని మొత్తం 48 మంది అనాథ చిన్నారులకు కలెక్టర్ తన నిధులతో స్పోర్ట్స్ డ్రెస్ లను, (చెస్,క్యారమ్, షటిల్, రింగ్ బాల్,)ఆట వస్తువులను స్థాని క సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్‌తో కలిసి పంపిణీ చేశారు. స్పో ర్ట్స్ బూట్లను కూడా తెప్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో ముచ్చటించారు. బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. చదువుతో పాటు ఆసక్తి ఉన్న ఆటలు ఆడాలని చెప్పారు. చిన్నారులకు కరా టే శిక్షణ ఇప్పించాలని, కూచిపూడి నృత్యం నేర్పించాలని డీసీపీఓ కరిష్మా ను ఆదేశించా రు. సదనం పక్కనే ఉన్న వయోవృద్ధుల ఆశ్ర మంలో ఆశ్రయం పొందుతు న్న ఏడుగురు వృద్ధులకు చీర లను పంపిణీ చేసిన కలెక్టర్ వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో భోజనం ఎలా ఉంటుందని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు చెప్పాలని కోరగా తమకు అన్ని వసతులతో పాటు మంచి భోజనం ఇస్తున్నారని వృద్ధు లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బాల సదనం, వయో వృద్ధుల ఆశ్రమ నిర్వాహ కులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడి కాలువ) భూసేకరణ పనులను వేగవంతంగా ఎటువంటి ఆలస్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయ బడినందున, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీలకు అనుగు ణంగా మంజూరైన చెక్కులను పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని అన్నారు. రైతులకు బకాయిలేని విధంగా మొత్తం పరిహారంచెల్లింపులు పూర్తిచేయాలని ఆదేశించారు. చెక్కులు స్వీకరించేందుకు నిరాకరించిన రైతులను ఒప్పించి, ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించి, భూసేకరణను వేగవంతం చేయడానికి రెవెన్యూ,ఇరిగేషన్ శాఖలు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్.ఈ రహీముద్దీన్, ఇరిగేషన్ శాఖ డిఈ, ఏఈలు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ధరూర్ తహసిల్దార్ నరేందర్ పాల్గొన్నారు.




# యూరియా కోసం క్యూలో ఉన్న రైతు చెంపపై చెయిచేసుకున్న మరికల్ ఎస్సై రాము



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం లాల్కోట చౌరస్తా దగ్గర ఉన్న తిలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర రైతులు యూరియా కోసం పడిగాపులు కాసు ఉంటున్నారు. యూరియా సరైన సమయంలో రైతుల పంటలకు సరిపడే విధంగా లేనందున రైతులము అల్లాడిపోతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు వారిపై దురుసుగా ప్రవర్తించడం సరికాదని అంటున్నారు. యూరియా కోసం రైతులు భారీగా తరలి రావడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పరిస్థితిని అదుపుచేసే క్రమంలో ఓ రైతు యూరియా కోసం క్యూలో ఉండగా పరిస్థితిని అదుపు చేసే క్రమంలో రైతు చెంపపై కొట్టిన ఎస్సై రాము రైతులు యూరియా అడిగినందుకు రైతుని కొట్టడం సరికాదని పోలీసుల చర్యలపై రైతులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు అంటూ వ్యక్తం చేశారు. మరికల్ ఎస్సై రాముపై చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ : తిలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతులు గుంపుగా ఉన్నందున రైతులు క్యూ లైన్ లో ఉండి యూరియా తీసుకోవాలని మరికల్ ఎస్సై రాము రైతులతో దురుసుగా ప్రవర్తించినందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలుపుతూ యూరియా తీసుకోడానికి వచ్చే రైతులతో దురుసుగా ప్రవర్తించరాదని సహనంతో ఉండాలని యూరియా కేంద్ర వద్ద ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి : కలెక్టర్

**నారాయణపేటజిల్లా ప్రతినిధిమేజర్‌న్యూస్:** వినాయకుడి ఆశీస్సులు అందరికీ ఎల్లవే ళలా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకాంక్షించారు. నారాయణపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో గణేశపూజలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# చెంచువాడ పాఠశాలకు టీచర్ల కొరతపై స్పందించిన ఎమ్మెల్యే

**- పాఠశాలకు డిప్యూటేషన్ పై ఇద్దరు టీచర్లు**
**- తరగతి గదులను వెంటనే ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి**

**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేరు మున్సిపాలిటీ ఏడవ వార్డు చెంచువాడలో మండల ప్రాథమిక పాఠశాలలో గతంలో 40 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలకు ఇద్దరు టీచర్లు ఉన్నారు ప్రస్తుతం 93 మంది విద్యార్థులు ఉండడంతో టీచర్లు కావాలని పాఠశాల ఉపాధ్యాయుడు చిన్న రాములు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకుపోగా స్థానిక ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే తూడీ మెగారెడ్డి తక్షణమే ఎంఈఓ జయరాములు గారితో ఫోన్లో మాట్లాడారు వెంటనే స్పందించిన ఎంఈఓ డిప్యూటేషన్ పై శనివారం చెంచువాడ స్కూల్కు ఇద్దరు టీచర్లను నియమించారు. పాఠశాలకు కావలసిన అదనపు గదులు త్వరలోనే పరిష్కరిస్తానని. ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శనివారం కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్. పాఠశాలను సందర్శించారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి.,ఎంఈఓ జయరాములుకి, కాంగ్రెస్ పార్టీ నాయకులుకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, రామన్ గౌడ్, రణధీర్ రెడ్డి, డైరెక్టర్ రాములు, శివ సాయి, 4. వార్డు యువ నాయకుడు శివకుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు రజాక్ నరసింహ, కటికల వినోదు, మిర్చి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## వితంతువులు ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పి. నరసింహ డిమాండ్**




**కోడేరు, మేజర్‌న్యూస్:** జిల్లాలో భర్తలను కోల్పోయి కుటుంబ భారాన్ని మోస్తు న్న వితంతు మహిళలకు తక్షణమే వితంతు పింఛన్లు మంజూరు చేయాలని శనివారం కోడేరు మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కోడేరు మండలకమిటీ ఆధ్వర్యంలో వితంతు మహిళలకు పింఛన్లు అందజేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గత ఐదు సంవత్స రాల నుండి భర్తల కోల్పోయిన మహిళలు పెన్షన్లు లేక ఆర్థిక భారాన్ని భరిస్తూ అప్పులు చేస్తూ కుటుంబాన్ని నడుపుతున్నారని ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వితంతు మహిళలకు రక్షణ పెన్షన్లు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని లేనిచో జిల్లాలో వితంతు మహిళలని సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. తహసిల్దార్ విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కాకం వెంకటయ్య, రైతు సంఘం నాయకులు పిరవి, డివైఎఫ్ఐ నర్సాయిపల్లి నాయకులు రామ్‌కుమార్ గౌడ్, బాధితమహిళలు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
**నాగర్‌కర్నూల్ జిల్లా :** బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757